www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

ఆదివారం 17 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 168 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గం

ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా?

బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు?

విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతిప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలి

ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి

అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలి

ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ

రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు

పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు

పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

2 లో..

# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని




**న్యూఢిల్లీ, నవంబర్ 16 వెలుతురు:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా 2 లో..

### అఘాడీ కూటమి కంటే మాది భిన్నమైన అభివృద్ధి

మహాయుతి ప్రభుత్వ హయంలో పరిపాలన అందించారు

మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ..

మహారాష్ట్రలో బీజేపీ కార్యకర్తలతో సమావేశంలో మోదీ

## కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది

మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,నవంబర్16 వెలుతురు:** కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు 2 లో..

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

- ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు
- ఇలాంటి ఘటనలు సహించబోమన్న చైర్మన్



**హైదరాబాద్,నవంబర్16 వెలుతురు:** సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం 2 లో..

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

- ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు
- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

2 లో..

**చంద్రాపూర్, నవంబర్ 16 వెలుతురు:** శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో




## వర్ధ ఎమ్మెల్యే అభ్యర్థి పంకజ్ బోయర్ గారి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నా ఎమ్మెల్యే పాయల్ శంకర్





**మహారాష్ట్ర వెలుతురు నవంబర్ 16:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో బీజేపి అభ్యర్థుల తరపున ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ 2 లో..

## మూసీ మే లూటో ఢిల్లీ మే బాంటో

- ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్
- తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి



**హైదరాబాద్, నవంబర్ 16 వెలుతురు:** మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు 2 లో..

### మూసీ బాధితులకు బిజెపి అండ

బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్16 వెలుతురు:** మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో



2 లో..

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

- పదకొండు నెలల్లో మెరుగైన పాలన,
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు,
- తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 16 వెలుతురు :** గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో 2 లో..



## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

- విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఖండించండి.
- బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం..
- వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం నోరెందుకు మెదపడం లేదు?
- రాష్ట్రప్రభుత్వం వెంటనే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి
- అక్రమ నిర్బంధాలను చేధించుకుని బాసర ట్రిపుల్ ఐటీ ముందు ఏబివిపి కార్యకర్తలు చేపట్టిన ఆందోళన విజయవంతం
- రాష్ట్రవ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థి ఉద్యమాలతో వణుకు పుట్టించాం
- చింతకాయల ఝాన్సీ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:** శనివారం రోజున అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ కార్యకర్తలు మరియు విద్యార్థులతో కలిసి నిర్మల్ జిల్లాలోని బాసర ఐఐఐటి ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ సరస్వతి నిలయంలో ఉన్నత విద్యను అభ్యసించి తన భవిష్యత్తును బంగారు బాటలో నడిచే విధంగా ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోటి ఆశలతో సరస్వతీ నిలయంలో అడుగుపెట్టిన పేదింటి బిడ్డ బాసర ఐఐఐటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియా ఆత్మహత్య చేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు సీనియర్ల, అధికారుల యొక్క వేధింపులు మరియు వాటిపైన అనేకసార్లు యూనివర్సిటీ అధికారులకు 2 లో..

## అమరావతి నిర్మాణంలో సింగపూరును భాగస్వామిగా చేయండి

- వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ
- తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ చార్జీకి అనుమతించండి
- నగరాన్ని ఆదుకునేందుకు సహకరించండి
- రాష్ట్ర జీఎస్టీపై సర్ ఛార్జ్ విధించే వెసులుబాటు కల్పించండి
- నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చండి
- రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించండి
- నిర్మల సీతారామన్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- సీతారామన్, జైశంకర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పన్నులు, ఇమ్మిగ్రేషన్, సింగపూర్ సహకారంపై చర్చ

2 లో..



**అమరావతి, నవంబర్ 16 వెలుతురు:** రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు బిజి బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయాలని

(మొదటి పేజీ తరువాయి..)

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

హైదరాబాద్, నవంబర్ 16 : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని ౦౹ూజ సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా?

తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్ధించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%ొ% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ొ% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## మూసీ మే లూటో ఢిల్లీ మే బాంటో




పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోదీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

**- అఘాడీ కూటమి కంటే మాది భిన్నమైన అభివృద్ధి**

మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు. మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు. ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు. కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి )లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన శరద్ పవార్ వర్గానికి చెందిన , అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ, ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి.

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు.

వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

# అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి..)

ఫిర్యాదు చేసిన పట్టించుకోని కారణంగా మానసికంగా ఎంతో కృంగిపోయిన విద్యార్థిని నిండు ప్రాణాలు సరస్వతి ఒడిలో కోల్పోయింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలి, కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ నాయకులు శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థి నాయకుల పైన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాకేష్ ప్రైవేట్ సెక్యూరిటీని ఉసకొలిపి విచక్షణారహితంగా కర్రలతో దాడి చేయించడం జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి నాయకుడు ప్రాణాపాయ స్థితిలో ఐసియు లో చికిత్స పొందుతున్నాడు.

దీనికి సంబంధించి సెక్యూరిటీపై నామమాత్రంగా ఇద్దరినీ అరెస్టు చేసి చేతులు దులుపుకొంది. బాసర ఐఐఐటి లో ఇలాంటి ఆత్మహత్యలు కొత్తేమి కాదు, చదువుల కొలిమితో అనునిత్యం విరజిల్లాల్సిన సరస్వతీ నిలయం విద్యార్థుల ఆత్మహత్యలతో స్మశాన వాటికగా మారుతుంది. ప్రభుత్వాలు మారుతున్న ఐఐఐటి లో విద్యార్థుల ఆత్మహత్యలు ఆగడం లేదు. ఆత్మహత్యలకు కారణాలు తెలుసుకుని విచారణ జరిపితే మొదటి ఆత్మహత్య జరిగినప్పుడే తగిన చర్యలు తీసుకుంటే ఇలా ఆత్మహత్యల సంఖ్య పదుల సంఖ్య కి చేరుకునేది ఇవన్నీ పట్టించుకోని ప్రభుత్వాలు న్యాయం చేయమని కోరితే దాడికి పాల్పడడం హేయమైన చర్య. గతంలో బోధన్ సీఐగా పనిచేసిన రాకేష్ గురించి చెప్పాలంటే అతడి రాసలీలల గురించి సోషల్ మీడియా కూస్తుంది. అటువంటి వారిని సిఎస్ఓ గా నియమించి రౌడీల కంటే దారుణంగా విచ్చలవిడిగా రెచ్చిపోతూ ఆడబిడ్డలను వేధిస్తున్న పట్టించుకోని అధికారులు, ఆయనకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అధికారం లేదు. నలుగురి విద్యార్థి నాయకుల పైన దాడి చేసి యూనివర్సిటీలో అడుగు పెట్టకుండా విద్యార్థుల సమస్యలు తెలుసుకోకుండా అడ్డుకట్ట వేయాలని దాడి చేయించిన చూసిన వారికి ఇదే మా హెచ్చరిక. విద్యాసంస్థల పరిరక్షణ మా ధ్యేయం. నేడు చేస్తున్న ఈ ఉద్యమమే నీకు చెప్పు దెబ్బ. ఇంతటితో అయినా యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లన్నీ నెరవేర్చాలని ఏబీవీపీ హెచ్చరిస్తుంది. లేనిపక్షంలో ఈ ఉద్యమం ఇంతటితో ఆగదు. రాష్ట్రవ్యాప్తంగ పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

**డిమాండ్స్:**

స్వాతి ప్రియ ఆత్మహత్యతో పాటు వరుస ఆత్మహత్యలపైన విచారణ జరిపించి బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలి.

ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని నియామకం చేసి యూనివర్సిటీని కాపాడాలి.

బందీఖానాను తలపిస్తున్న బాసర ఐఐఐటి లో విద్యార్థులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కల్పించాలి.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. మెరుగైన హాస్టల్ వసతి, మౌళిక సౌకర్యాలు కల్పించాలి.

విద్యార్థులపై, విద్యార్థి సంఘాల నాయకులపై రౌడీల ప్రవర్తించిన CSO రాకేష్ తో పాటు బాధ్యులపైన క్రిమినల్ కేసులు పెట్టాలి.

ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రాంబాబు, శివ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పృథ్వి, కళ్యాణి రాష్ట్ర కార్యసమితి సభ్యులు జీవన్, శశి శ్రీరామ్, హరిప్రసాద్, రంజిత్, అజయ్, శశి, సూర్య, జిల్లా కన్వీనర్ లు రోహిత్, దామ సునీల్ అక్షయ్, శశి, నగేష్, గోపాల్, సుజిత్, విష్ణు, రాజశేఖర్, సునీల్, రాజు కార్యకర్తలు సాయిప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో రాజకీయాల గురించి మాట్లాడడం కరెక్ట్ కాదు

**తిరుమలలో పూర్తిగా బ్యాన్ చేయాలనే ఆలోచనలో ఉన్నాం**

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి**

**అమరావతి, నవంబర్ 16 వెలుతురు:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. ప్రతీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారాయన. స్వయంగా భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. వారి నుంచి కీలక సమాచారాన్ని తీసుకున్నారు. కొత్త చట్టాలేవీ తీసుకు రాకుండా ఉన్నవాటికి పదును పెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఇటీవల ఓ ఛానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు బయటపెట్టారు చైర్మన్ బీఆర్ నాయుడు. తాము ఏ పని చేసినా బోర్డులో చర్చించిన తర్వాత, సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. టీటీడీ చాలా చట్టాలు తీసుకొచ్చిందని, కొత్తగా తీసుకొచ్చేవి ఏమీ లేవన్నారు. తిరుమలలో రాజకీయాల గురించి మాట్లాడడం కరెక్ట్ కాదని, దాన్ని పూర్తిగా బ్యాన్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు మనసులోని మాట బయటపెట్టారు టీటీడీ చైర్మన్. రాజకీయాలు మాట్లాడినవారు, వాటిని టెలికాస్ట్ చేసినవారిపై కేసులు పెట్టిస్తామన్నారు. తిరుమల పవిత్రను కాపాడడమే తమ ఉద్దేశ్యమన్నారు. గాలి వార్తలకు చెక్ పెట్టాలన్నది ఆయన ప్రధాన ఆలోచన. ప్రస్తుతం బోర్డులో చాలామంది పెద్దవాళ్లు ఉన్నారని, గతంలో పని చేసిన అనుభవం ఉందన్నారు బీఆర్ నాయుడు. శ్రీవారి ఆస్తులను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలన్నది మరో ఆలోచన. శ్రీవారి నగదు ప్రైవేటు బ్యాంకులో ఉండడం సరికాదన్నారు. పనిలోపనిగా శ్రీవాణి టికెట్లు విషయాన్ని ప్రస్తావించారు. దానికి సంబంధించిన టికెట్ల నిధులు నేరుగా శ్రీవారి ట్రస్టులో జమ అయ్యేలా మంతనాలు జరుపుతున్నారట. బోర్డు సభ్యుల ఆమోదం తర్వాత అప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతామన్నారు. భక్తులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు చైర్మన్ బీఆర్‌నాయుడు. శ్రీవారి దర్శనం పేరిట భక్తులను గంటల తరబడి కంటెయినర్‌లో లాక్ చేయడం కరెక్ట్ కాదన్నది ఆయన ఆలోచన. నీళ్లు, ఫుడ్, టిఫిన్ ఇస్తున్నారని అది సమస్య కాదని అన్నారు. ఒక వ్యక్తిని అన్ని గంటలు నిర్బధించడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందనేది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడి భక్తులు తిరుమలకు వస్తుంటారని, కనీసం రెండు సెకన్ల పాటు దేవుడ్ని చూసే అవకాశం కల్పించలేకపోతున్నామని అన్నారు. అలాంటప్పుడు భక్తులకు శ్రీవారి మీద ఎలాంటి నమ్మకం కలుగుతుందని మనసులోని బాధను బయటపెట్టారు. అలాంటి భక్తులు మళ్లీ తిరుమల వస్తారా? అని అన్నారు. గతంలో తిరుమలకు వచ్చే భక్తులకు టైమింగ్ ట్యాగ్ వేసేవారని, దాన్ని ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నామని తెలిపారు. చాలామంది భక్తుల నుంచి సమాచారాన్ని సేకరించారాయన. తిరుమలకు వచ్చినా తమకు తృప్తిలేదని, వృద్దులమని చెప్పినా లాగి పారేస్తున్నారంటూ మొరపెట్టుకున్నారట. టైమింగ్ ట్యాగ్ వేసి గంట లేదా రెండు సమయంలో దర్శనం జరిగేలా ప్లాన్ చేస్తున్నారట. ఎంతమంది వచ్చారన్నది ముఖ్యం కాదని, భక్తుడికి దర్శనమే ముఖ్యమంటున్నారు. దర్శనం అనేది భక్తులకు కరెక్ట్ టైమ్ ఇస్తే, చుట్టుపక్కల టెంపుల్‌ని సందర్శిస్తారని, వారికి కొంత తృప్తి కలుగుతుందని అంటున్నారు. బీఆర్ నాయుడు ఆలోచనలు కార్యరూపం దాల్చితే బోర్డు చైర్మన్‌గా భక్తుల మనసులో కలకాలం నిలిచిపోతారని అంటున్నారు శ్రీవారి భక్తులు.

(మొదటి పేజీ తరువాయి..)

## మూసీ బాధితులకు బిజెపి అండ

వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.

## వర్ధ ఎమ్మెల్యే అభ్యర్థి పంకజ్ బోయర్ గారి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నా ఎమ్మెల్యే పాయల్ శంకర్

శంకర్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వర్ధ ఎమ్మెల్యే అభ్యర్థి పంకజ్ బోయర్ దంతొలి పట్టణంలో ఆయన ప్రచారం నిర్వహించి బిజెపి పార్టీని ఆదరించారు కోరారు. అదేవిధంగా ఈనెల 17న స్వాలంబి విద్యాలయ సభ గ్రౌండ్లో నిర్వహించనున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో మరోసారి బిజెపి అధికారంలో రావడం ఖాయం అన్నారు. ప్రజల నుంచి బిజెపి కూటమికి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

## అమరావతి నిర్మాణంలో సింగపూరును భాగస్వామిగా చేయండి




కోరారు. అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ఎయిర్‌పోర్టు నుంచి అధికారిక నివాసానికి చేరుకున్నారు. తొలుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో దాదాపు 45 నిమిషాల సేపు సమావేశమయ్యారు. వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ నగరాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర జీఎస్టీపై తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ ఛార్జ్‌ని విధించే వెసులుబాటు కల్పించాలని కోరారు. అలాగే కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నదుల అనుసంధానం గురించి చర్చ జరిగింది. గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చాలని భావిస్తున్నామన్నారు. ఇది ఏపీకి ముఖ్యమైన అంశంగా చెప్పుకొచ్చిన సీఎం, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నదుల అనుసంధానం విషయంలో యూపీ, ఎంపీ రాష్ట్రాల(కెన్-బెట్వా రివర్ లింకింగ్) మాదిరిగా ఏపీకి సాయం చేయాలని కోరారు. దీంతో కరువు పీడిత ప్రకాశం, రాయలసీమ ప్రాంతాలకు త్రాగు, సాగు నీరు అందించవచ్చని సీతారామన్‌కు వివరించారు. నదుల అనుసంధానం సాయంపై సానుకూలంగా స్పందించిన ఆర్థికమంత్రి, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆమె సూచించారు. కొన్ని నీటిపారుదల ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నామని వాటికి నిధులు సహాయం చేయాలని చెప్పుకొచ్చారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సీఎం చంద్రబాబు అరగంటకు పైగానే భేటీ అయ్యారు. అమెరికాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు, తీసుకోనున్న పాలసీలు, భారత ఆర్థిక రంగంపై ప్రభావం గురించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. ఏపీ నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి వెళ్తుండడంతో వారిపై అమెరికా నూతన ప్రభుత్వ విధానాల ప్రభావంపై ఆయనతో చర్చించారు. విదేశాలకు వెళ్లే సమయంలో ఏపీ విద్యార్థులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. దీనికితోడు అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన వినతిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. దేశ ఆర్థిక రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న ఏపీ, మరింత త్వరితగతిన అభివృద్ధి సాధించడానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ సహకారాలను అందించాలని విన్నవించారు.

## పాత్రికేయ సోదరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ నేత లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**



జాతీయ పాత్రికేయుల దినోత్సవం పురస్కరించుకొని పాత్రికేయ సోదరులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తు అయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ నిజాన్ని నిర్భయంగా తమ గళంతో,కలంతో మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తు,సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్నటువంటి పాత్రికేయ రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల యొక్క మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేయాలని సూచించారు. మెరుగైన సమాజం కోసం పాటుపడాలని కోరారు.

## తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం

**-ఎంఎల్ సి ప్రొఫెసర్ ఎం. కోదండరాం**




( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 16:**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శప్రాయమని శాసనమండలి సభ్యులు, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. కోదండరాం అన్నారు. శనివారం హైదరాబాదులోని బిర్లా సైన్స్ సెంటర్ లోని భాస్కర ఆడిటోరియంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన పాన్ ఇండియన్ నేషనల్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు రావడానికి కారణం ఇక్కడ సంస్కృతి సంప్రదాయాలే కారణమన్నారు. కళలకు, కళాకారుల కు పుట్టినిల్లుగా భాసిల్లే తెలంగాణ గడ్డపై పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని కోదండరాం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ లో జరిగిన కులగణన లో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**వెలుతురు, హిమాయత్ నగర్, నవంబర్ 16:**

హిమాయత్ నగర్ డివిజన్ లో బీసీ ఎస్సీ ఎస్టి కులగరణ సర్వే లో ప్రముఖులను కలిసే భాగంగా శని వారం టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ఇంటికి వెళ్లడం జరిగిందని హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన కుటుంబం వివరాలను వెల్లడించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ,నోడల్ ఆఫీసర్ డాక్టర్ వనజ కుమారి, నారాయణగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ,ప్రాపర్టీ టాక్స్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ ,మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము,శానిటైజేషన్ సూపర్వైజర్ తిరుపతి, వివిధ డిపార్ట్మెంట్స్ సూపర్వైజర్స్, ఆశా వర్కర్స్, ఆర్ పీస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ జి రామన్ గౌడ్ ,అయ్యో, నయీమ్, మహేష్ కుమార్, జాకీ హుస్సేన్, అభిషేక్, సాయికుమార్, జగదీష్, తదితరులు పాల్గొనడం జరిగింది,

## శామీర్ పేట్ లో సమగ్ర సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**వెలుతురు, మేడ్చల్ మల్కాజిగిరి, నవంబర్ 16:**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శామీర్ పేట్ మండలంలోని శామీర్ పేట్ లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. కుటుంబ వివరాల సేకరణలో ఏలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

## పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈనెల 18 నుంచి 30 వరకు పొడిగించాలి

**డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ లో డైరెక్టర్ కృష్ణారావు గారికి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**

పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ఇంకా రెండు రోజులే ఉన్నందున (ఈనెల 18 చివరి తేదీ) ఫీజు గడువును 30 వరకు పొడిగించాలని విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు వారికి సంబంధించిన స్కూల్ ఎడ్యుకేషన్ వివరాలు ఇంకా యుడైస్ పోర్టల్ లో నమోదు చేసుకోలేదని గతంలో కేవలం పదవ తరగతి విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే ఫీజు చెల్లించే అవకాశం ఉండేదని కానీ ఈ సంవత్సరం ఖచ్చితంగా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్లైన్లో నమోదు తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులు వారి వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడంతో పాటు ఆన్లైన్లో విద్యార్థులు నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 18 నుంచి 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

## తూప్రాన్ జర్నలిస్ట్ లకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

**జర్నలిస్ట్ లను సన్మానించిన దుర్గా మాత రియల్ ఎస్టేట్ అధినేత కైలాస్ రాంచంద్రం గుప్త**

**హాజరైన ప్రముఖులు బుడ్డ భాగ్యరాజు, డాక్టర్ అఫ్సర్**





**తూప్రాన్, వెలుతురు నవంబర్ 16:**

తూప్రాన్ జర్నలిస్ట్ లను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా దుర్గా మాత రియల్ ఎస్టేట్ అధినేత కైలాస్ రాంచంద్రం గుప్త, బుడ్డ భాగ్య రాజు, డాక్టర్ అఫ్సర్, కుమ్మరి రమేష్, యాదగిరి, బల్ రాంరెడ్డి ల బృందం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కైలాస్ రాం చందర్ గుప్త మాట్లాడుతూ తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని గుర్తు చేశారు. అనంతరం బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి అద్దంగా నిలుస్తుంది. నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల కృషి ఎనలేనిది అని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను సమన్వయంతో ప్రజలకు అందించి, సమాజం చైతన్యవంతం కావడానికి సహాయపడుతున్న పాత్రికేయులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్, బుక్క అశోక్, ఐ.రవీందర్, శివ శంకర్ గౌడ్, పెద్ది గారి నగేష్, గైనిభైటి భాస్కర్ గౌడ్, ఎస్. సంధీప్, రాజ శేఖర్, జయ్ పాల్ రాథోడ్, గౌస్ భాయ్, అఖిల్ భాయ్, భూషణం చారి, గడ్డం ప్రశాంత్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హరి ప్రసాద్, పూర్ణ రాజు, డి.కృష్ణ, పి.ఆంజనేయులు గౌడ్ , కే.వేణుగోపాల్, చందూ, కే.మోజేస్, వి.దయానంద్ గౌడ్, హర్ష వర్ధన్ గౌడ్ తదితరులను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు.

## బార్ అసోసియేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 16:**




హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ బిల్డింగ్ ను నూతనంగా నిర్మించుటకు శని వారం నాడు రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు,కాగా న్యాయవాదుల పరస్పర సహకార సంఘం విడుదల చేసిన 7 లక్షల 50 వేల రూపాయలతో నిర్మిచనున్న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు,అందులో భాగంగా జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ,ఈ భవన నిర్మాణం వల్ల హయత్ నగర్ కోర్టు కార్యనిర్వాహక సభ్యులు మరియు ప్రాక్టీస్ చేసే న్యాయవాదులకు సౌకర్యం లభిస్తుంది.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ,న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయి రెడ్డి ,కోర్టు సూపరిండెంట్ ధార రాములు ,లైబ్రరీ సెక్రెటసరీ మేకల సతీష్ ,గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్ ,లేడీస్ సెక్రటరీ తూము సరిత ,కార్యవర్గ సభ్యులు అవనగంటి నాగిరెడ్డి, వేదం సాయి కృష్ణ, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి మరియు సీనియర్ న్యాయవాది రమణ, చిట్టి సతీష్ గౌడ్ తదితర న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## సమగ్ర సర్వే ప్రొ ఫార్మాలను భద్రంగా ఉంచాలి: కలెక్టర్ గౌతమ్



**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 16:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతిరోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామ పంచాయతీ/మండల కార్యాలయాలలో భద్రపరచాలని, ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు ఎంపిడిఓలను ఆదేశించారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం, పూడురులలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏరోజుకారోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ఎన్యుమరేటర్ల వారిగా ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామపంచాయతీ/మండల కార్యాలయాలలో భద్రపరచాలని అన్నారు. ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఎన్యుమరేటర్ల నమోదు ప్రక్రియ పూర్తైన వెంటనే ఆపరేటర్ల ద్వారా కంప్యూటర్లలో అప్ లోడ్ చేయించాలని ఎంపిడిఓలకు సూ చించారు. ఎన్యుమరేటర్లు దగ్గరుండి ఆపరేటర్ల ద్వారా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ఆప్ లోడ్ చేయించాలని కలెక్టర్ తెలి పారు. ప్రొఫార్మాల నమోదులో ఏలాంటి తప్పులు జరుగకుండా చూసుకోవాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తప్పకుండా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహాసీల్దారు శైలజ, ఎంపిడిఓ, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అరుదైన రికార్డు

**అత్యధిక కేసులు పరిష్కరించిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్**


**(త్రిపుర, నవంబర్ 16 వెలుతురు):**

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్కు అరుదైన రికార్డు దక్కింది.. న్యాయమూర్తిగా అత్యధిక కేసులు పరిష్కరించి జస్టిస్ అమర్నాథ్గౌడ్ రికార్డ్ సృష్టించారు.. ఈ క్రమంలో.. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు.. మరోవైపు.. జస్టిస్ అమర్నాథ్గౌడ్కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్లో చోటు దక్కింది.2017 నుంచి ఇప్పటివరకు 92 వేల కేసులు పరిష్కరించారు జస్టిస్ అమర్నాథ్గౌడ్.. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్.. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు.. ఈ సందర్భంగా తన బెంచ్లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్ గౌడ్ తెలిపారు.

## రాష్ట్ర సంస్కృతిక సారథిగా వెన్నెల నియామకం

**- గద్దర్ అన్న కూతురికి దక్కిన గౌరవం**

**- హర్షం వ్యక్తంచేసిన కళాకారులు**



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 16:**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు. కంటోన్మెట్ కంటెస్టెడ్ ఎంఎల్ ఏ అభ్యర్థి డాక్టర్. వి. వెన్నెల ను రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్పర్సన్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది, కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నెల ను సారథి చైర్ పర్సన్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో చిరస్థాయిలో నిలిపిందని తెలంగాణ రాష్ట్ర కళాకారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అయితే ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరు పై అవార్డులను ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## మేడ్చల్ మల్కాజ్ గిరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కు జరిగిన ఎన్నికలు





**వెలుతురు, మేడ్చల్ మల్కాజిగిరి, నవంబర్ 16:**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి, రవి ప్రకాష్ అధ్యక్షతన తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నిబంధనల ప్రకారం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరమ్ ఎన్నికలు , ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, అంతాయిపల్లిలో నిర్వహించారు. క్రింది సభ్యులు మూడు సంవత్సరాల కాలానికి 2024 - 2027 వరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రకటించారు. అధ్యక్షుడిగా- ఎం మాణిక్యం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఘట్కేసర్ కార్యదర్శిగా - కె కమల్ దాస్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కుత్బుల్లాపూర్ కోశాధికారిగా - ఈ తిరుపతయ్య , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, నాగారం ఉపాధ్యక్షుడు - వి నరసింహ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,బహదూర్పల్లి జాయింట్ సెక్రటరీ(W) - యు జ్యోతి , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఇసిబిల్ దఆర్గనైజింగ్ సెక్రటరీ -కె రాఘవేంద్ర, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కూకట్పల్లి ప్రచార కార్యదర్శి - జి శ్రవణ్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఘట్కేసర్ E.C. సభ్యుడిగా -పి శ్రీనివాస్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కేశవరం E.C. సభ్యురాలు (W) -దకె వెంకట లక్ష్మి , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మేడ్చల్ ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షకార్యదర్శులు- ఎండీ గౌస్ హాస్మి-మాధవ్ గౌడ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీ భరత్ కుమార్, జిల్లా కోశాధికారి శ్రీ ఈఎస్ఎస్ గిరికాంత్ జాయింట్ సెక్రటరీ (విమెన్) - శ్రీమతి.రజిని, ప్రచార కార్యదర్శి- వి.కొండల్ రావు మల్కాజిగిరి యూనిట్ సెక్రటరీ -కె.వేణుగోపాల్ మల్కాజిగిరి ఉపాధ్యక్షురాలు -అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 న విద్యా ధ్రువీకరణ పత్రాల పరిశీలన: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 16:**



ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 19 న జరగబోయే సర్టిఫికేట్ వెరిఫికేషన్ మరియు కౌన్సెలింగ్ కార్యక్రమానికి 10.30 గంటలకు హాజరుకావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య అధికారి రఘునాథ్ స్వామి ఒక ప్రకటన లో తెలిపారు,అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యా సర్టిఫికేట్లు మరియు స్థానికతకు సంబంధించిన ధృవపత్రాలతో పాటు రావాలి. సెలెక్ట్ అయినా అభ్యర్థులందరికీ తెలియజేయబడింది, ఎటువంటి ఫేక్ కాల్స్ నమ్మవొద్దు, ఉద్యోగ నియామకాలకి సంబంధించిన అధికారిక సమాచారాన్ని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, మేడ్చల్ మల్కాజిగిరి యొక్క అధికారిక వెబ్సైట్ మాత్రమే విడుదల చేస్తారు. ఎవరైనా వ్యక్తులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అధికారులుమని కాల్ చేస్తే అగంతకులని నమ్మవొద్దని అని, అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కు వాట్సాప్ హెల్ప్ లైన్ నంబర్: 9440446106, టోల్ ఫ్రీ నంబర్: 1064, ఇమెయిల్: dg_acb@telangana.gov.in లేదా సమీప పోలీస్ స్టేషన్ లో నివేదించవలసిందిగా కోరుచున్నాం లేదా జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయము అన్ని పనిరోజులలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 లోపు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గారిని నేరుగా సంప్రదించవచ్చు అని తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డా టి రఘునాథ్ స్వామి తెలిపారు,

## సంపాదకీయం..

# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం


ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం.

# బిజెపి ప్రతిష్ఠకు కీలకంగా రెండు రాష్ట్రాలు

### జార్ఖండ్, మహారాష్ట్రలో గెపు కోసం అష్టకష్టాలు

### అతిరథ మహారథులంతా ప్రచారంలో నిమగ్నం

న్యూఢిల్లీ,నవంబర్16( వెలుతురు):
జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం కోసం అతిరథ మహారథులు ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌థాన్,యోగి ఆదిత్యనాథ్ తదితరులంతా రంగంలోకి దిగారు. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా ఎన్‌డిఎకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదే అన్న ధీమాలో బిజెపి ఉంది. నవంబర్ చివరి వారంలో పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. జమిలి ఎన్నికల గురించి పట్టుదలగాఉన్న బిజెపికి ఈ గెలుపు అనివార్యం. ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే అంతగా అనుకూలం కాలగలదు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఒక అజేయ శక్తిగా ఎదిగింది. అయినా కాంగ్రెస్ ముక్త భార్త అంతగా పనిచేయలేదు. కాంగ్రెస్ పడిలేచిన తరంగంలా దూసుకుని వస్తోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో విపక్ష స్థానం దక్కించుకుంది. దీంతో రాహుత్ ఛరిష్మా కొంత పెరిగింది. అయితే బిజెపి ప్రజల పరంగా ఇష్లవాత్మనిర్ణయాలు తీసుకోవడం లేదు. పెరుగుతున్న ధరలు, జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి కల్పన, బ్యాంక్వడ్డీలు, బంగారం ధలు వంటివన్నీ ప్రజలను కుంగదీస్తున్నాయి. దీంతో బిజెపి తాను ఎంతో




చేశానని చెప్పుకున్న ప్రజలకు ఎక్కడం లేదు. అందుకే ఎన్నికల్లో ఘన విజయవాలు దక్కడం లేదు. పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు జరిగాయి. అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిజెపిని తిరిగి గెలిపించాలని బిజెపి నేతలు పదేపదే కోరుతున్నారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలోనూ, రాష్టాల్లోన్రు ప్రతి రోజూ ఒకరిద్దరు చొప్పున బిజెపిలో చేరుతున్నారు. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని పిలుపునిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. సిద్దాంతాలను వల్లె వేసే వామపక్షాలు ఇతరుల దయాదాక్షి ణ్యాలకోసం అర్రులు చాచడంతో అవి దిగజారిపోయాయి. సీతారం ఏచూరి మరణం కూడా లెఫ్టార్టీల ఉనికికి దెబ్బ. ఈ క్రమంలో జమిలి ఎన్నికల ద్వారా బిజెపి తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. ఇప్పటికే జమిలిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక సమర్పించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై అటోఇటో తేలనుంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా ఇండియాకూటమి కూడా గట్టిగానే ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని ఇండియా కూటమినేతలు అన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ వస్తున్న కూటమని గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.

# తెలుగు చిత్రసీమలో ట్రెండ్ సెట్టర్

### తనకుతానే పోటీగా ఎదిగిన మహోన్నతుడు కృష్ణ

### మరణించి రెండేళ్లయినా ఆయన జ్ఞాపకాలు పదిలం

హైదరాబాద్,నవంబర్16( వెలుతురు):
తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా పేరున్న నటశేఖ కృష్ణ రణించి రెండేళ్లు పూర్తయ్యాయి. 2022 నవంబర్ 15న పరమపదించారు. ఆయన ఓ ట్రెండ్ సెట్టర్‌గా పేరు సంపాదించారు. తెలుగు చలనచిత్ర సీమలో ఎందరో నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు తమదైన ముద్ర వేశారు. వారంతా చిత్రరంగం అభివృద్దికి దోహదపడ్డారు. చిత్రరంగం నుంచి కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కాయి. అనుబంధ రంగాల్లో ఎందరో ఉపాధి పొందు తున్నారు. ఇలా ఆనాటి నుంచినేటి వరకు చిత్రసీమ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో తమిళనాట స్థిరపడ్డ చిత్రరంగాన్ని హైదరాబాద్‌కు రప్పించే ప్రయత్నంలో అనేకానేకమంది కృషి చేశారు. ఆనాటి సిఎం చెన్నారెడ్డి పట్టుబట్టి వారిని హైదరాబాద్ రప్పించే ప్రయత్నం చేశారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి, స్టూడియోలు కట్టుకోవడానికి స్థలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ క్రమంలో చిత్రరంగంలో తనదైన ముద్ర వేసిన కృష్ణ కూడా హైదరాబాద్‌లో పద్మాలయా స్టూడియోస్ నిర్మాణం చేపట్టారు. అలాగే సినిమా రంగంలో ప్రత్యేకించి తనదైన ముద్రవేశారు. ఓ రకంగా చెప్పాలంటూ కృష్ణ సినిమా రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఇలా ఓతరానికి చెందిన నటుడిగా కృష్ణ నిలిచారు. అంతే గాకుండా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడు. తొలి 70 ఎంఎం చిత్రం, తొలి జేమ్స్ బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం, తొలి పుల్ స్కోప్ చిత్రం, తొలి ఈస్ట్ మాన్ కలర్, తొలి డీటీయస్ సినిమా.. ఇలా చెప్పుకుంటే పోతే కృష్ణ సినీప్రస్థానం లో ఎన్నో ప్రయోగాలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండిస్ట్రీలో నూతన ఒరవడికి ఆద్యుడిగా నిలిచిపోయారు. ఇవాళ ఈ ప్రయోగాలన్నీ కూడా చిత్రరంగంలో పెను మార్పులకు కారణం అయ్యాయి. ఎన్నెన్నో ప్రయోగాలకు తానే ముందు నిలిచిన కారణంగా మరెందరో కృష్ణను అనుకరించారు. అంతే గాకుండా ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇకపోతే కృష్ణలో మరో ప్రత్యేక గుణం ఉంది. సినిమా ప్రివ్యూ చూశాక అది ఆడుతుందో లేదో ఇట్టే చెప్పేశావారట. అందుకే మహేశ్ బాబు తన సినిమాల ఆడుతుందా లేదా అన్నది తండ్రి చెప్పాకనే విడుదల చేశారని అంటుంటారు. కృష్ణకు సినిమా నాడి బాగా తెలుసు. ఏ సమయంలో ఏ సినిమా తీస్తే ఆడుతుందో కూడా తెలుసు. ఎంచుకున్న కథలను కాలనుగుణంగా విడుదల చేసేవారు. ఎంచుకున్న కథలు, సినిమాల నిర్మాణంలో వేడం,ఎందరినో ఆదుకున్న మంచి మనసు కారణంగానే ఆయనొక సూపర్ స్టార్ కాగలిగారు. హీరో కృష్ణగా దాదాపు నాలుగు దశాబ్దాలు వెండితెరను ఏలినప్పటికీ ఎవరికీ ఎలాంటి పోటీ కాలేదు. తనకుతానే పోటీ అన్న విధంగా చిత్రరంగంలో ఎదిగారు. అలా కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయక సేవలు అందించారనే చెప్పాలి. సూపర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన ఆయన సినీ ప్రస్థానం సాహసమే ఊపిరిగా.. ధైర్యమే ఆయుధంగా సాగింది. పౌరాణికం, సాంఘికం, జానపదం, జేమ్స్‌బాండ్ చిత్రాల్లోనే కాదు చారిత్రక నేపథ్య కలిగిన చిత్రాలను సైతం తెరకెక్కిం చారు. వెండితెరపై కృష్ణ సృష్టించిన సంచలనాలకు కొదవలేదు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం కూడా కృష్ణకే చెల్లింది. అలా ఏడాదికి పదికి పైగా సినిమాలు చేసేవారు. ఒక ఏడాది 17 సినిమాల్లో నటించారు. 9 ఏళ్లలో అన్ని పాత్రలు కలుపుకుని 100 సినిమాలు చేశారు. వందవ సినిమాగా వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' చలనచిత్రరంగంలో ఓ ప్రభంజనం సృష్టించింది. అప్పటివరకు కృష్ణ నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే,ఈ సినిమా ఒక్కటీ మరో ఎత్తు. సంభాషణలు పలికే తీరు, హావభావాలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసింది. 'మోసగాళ్లకు మోసగాళ్లు'తో ఆ లోటును తీర్చేశారు కృష్ణ. అప్పట్లోనే ఈ చిత్రం పాన్ ఇండియా చిత్రంగా పలు భాషల్లో విడుదలైంది. ఇంగ్లీషులో సంచలనం సృష్టించిన మెకానస్ గోల్డ్ చిత్రం స్ఫూర్తితో దీనిని తెరకెక్కించిన తీరు ఇప్పటికీ వండరే. అప్పుడే ఈస్ట్‌మన్ కలర్‌లో దీనిని నిర్మించిన ఘనత కృష్ణకు మాత్రమే



దక్కింది.ఇకపోతే గూఢచారి సినిమాలను కూడా తెలుగుసీమకు పరిచయం చేశారు. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జోన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కృష్ణ సినిమాలు నిలిచేవి. అప్పటివరకు సాగుతున్న ఒరవడిని అధిగమించి తన సినిమాల్లో వైవిధ్యం చూపించేందుకు ఎంతటి సాహసమైనా చేసేవారు. అలా 'కొల్లేటి కాపురం' సినిమాతో తెలుగు తెరకు ఆర్.ఓ సాంకేతికతనకు పరిచయం చేశారు. 'గూడుపుఠాణి' చిత్రాన్ని మొదటి ఆర్ డబ్ల్యు కలర్‌తో తీశారు. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం 'భలే దొంగలు'. తొలి 70 ఎంఎం సినిమా 'సింహాసనం'. స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి సినిమా ఇది. తొలి ఫుల్‌స్కోప్ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. కృష్ణ నటించిన మల్టీస్టారర్ రికార్డును ఇంతవరకు ఎవరూ అందుకోలేకపోయారు. తన తరం నటులతో మొదలైన ఆయన మల్టీస్టారర్ ప్రస్థానం తన తరువాతి తరం నటులతో కూడా కొనసాగింది. 'మల్టీస్టారర్ మూవీ అంటే ఇలా ఉండాలి' అన్న మార్క్‌ను క్రియేట్ చేశారు. కెరీర్ మొత్తంలో 50 మల్టీస్టారర్స్ చేశారు. కృష్ణ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా 'సింహాసనం'. కుటుంబ బంధాలు, ఆత్మీయత, రక్తసంబంధాలు మేళవించిన సినిమాల్లో ఆయన నటించారు అనడం కంటే జీవించారు.ఇలా అనేకానేక వైవిధ్యమైన పాత్రలతో ముందుకు వచ్చారు కనుకనే కృష్ణకు అభిమానులు ఎక్కువ.

(ఆధ్యాత్మిక చింతన )

## కృష్ణుడు అంటే... ప్రేమతత్వం

తిరుమల,నవంబర్16( వెలుతురు):
కృష్ణుడి జీవితమే ఒక మానవ జీవన అనుభవసారం.. మూర్తీభవించిన వ్యక్తిత్వ వికాసం..శ్రీకృష్ణుని రూపం నల్లనిది.. మనసు మాత్రం వెన్న పూసలా తెల్లనిది.. దేనికీ భయపడని వ్యక్తిత్వంతో చేపట్టిన ప్రతీ పనిలోనూ విజయం సాధించాడు.. నమ్మిన వారికి కొండంత అండగా నిలిచాడు. అసలు కృష్ణుడంటేనే అలౌకిక ఆనందానికి ప్రతిరూపం.. సచ్చిదానంద రూపం.. సత్‌చిత్ ఆనంద స్వరూపం.. పాపాల్ని నాశనం చేసేదే కృష్ణ తత్వం.. కృష్టుడి పేరు తలుచుకుంటేనే అమరత్వం సిద్ధిస్తుంది.. జవసత్వాలు ఉట్టి పడతాయి.. కృష్ణ నామం కర్ణపేయంగా ఉంటుంది... పురాణాలలోను, తాత్విక గ్రంథాల లోను, జనబాహుళ్యంలోని గాధలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సాంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశువులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గొపికల మనసు దొచుకున్న వాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహువిధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. కాని ఆ శ్రీకృష్ణుని గురించి ఇంకా ఎన్నో విశేషాలు తెలుసుకోవలసినవి మిగిలిపోతూనే ఉంటాయి,




ఉన్నాయి.వెన్న ముద్దల దొంగ...ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగిలిస్తూ వెన్న దొంగగా ముద్రవేసుకున్నాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో మానవులకు అందని దేవరహస్యం ఉందట. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెపుతుంటారు మన పెద్దలు. తన భక్తుల మనసులోని ఆజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడు.అంతా క్రిష్ణమయం... కృష్ణ తత్వం చదివిన వారికి నిజమైన ప్రేమ తత్వం తెలుస్తుంది. కాలానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ధరిస్తాడు...కన్నయ్య వేణువును విడిచిపెట్టి క్షణం కూడా ఉండలేడు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే...చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కన్నయ్య తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. వాళ్ళందరు కలిసి వేణువుని అడిగితే ఇలా అందట... 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అంది. నిజమే! వేణువు అంతా శూన్యం. అంటే, పరిపూర్ణతకు చిహ్నం. మానవుడు అందుకోవాల్సిన మహత్తరమైన ఆధ్యాత్మిక సందేశాన్ని వేణువు అందిస్తుంది. నేను, నాది అనే వాటికి మనిషి దూరం కావాలి. తాను తానుగా మిగలాలి. తన స్వచ్ఛమైన మనస్సును మాధవుడికి అర్పించాలి. అలాంటి మనసున్న మనుషుల్ని పరమాత్మ అక్కున చేర్చుకుంటాడు. వ్యాసమహర్షి శ్రీభాగవతంలో రుతువర్ణన చేస్తూ...'కృష్ణమేఘం' అన్న మాట వాడారు. ఆ మేఘం వెంట వచ్చే మెరుపు కృష్ణయ్య చిరునవ్వేనట! మధురాధిపతే అఖిలం మధురం! కృష్ణుడు మధురకే కాదు, ప్రేమ మాధుర్యానికీ అధిపతి. మొత్తం మీద చెప్పాలంటే శ్రీకృష్ణుడు అంటే ఆనందతత్వం ప్రేమతత్వం స్నేహతత్వం ప్రకృతితత్వం నాయకత్వం నీవే తల్లివి దండ్రివి నీవే నా తోడు నీడ! నీవే సఖుడౌనీవే గురుడవు దైవమునీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా..

## ఐఐటి విద్యార్థి స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి :ఏబీవీపీ

### ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు వంగ సంజీవ రెడ్డి

### దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఇబ్రహీంపట్నం, వెలుతురు : నవంబర్ 16**

బాసర ఐఐటిలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ ఈనెల 12 మంగళవారం హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని సమాచారం తెలుసుకుని వెళుతున్న ఏబీవీపీ నాయకులపై అక్కడున్న ప్రవేట్ సిబ్బంది విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగిందని ఏబీవీపీ నాయకుల పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఏబీవీపీ పిలుపుమేరకు స్థానిక బాసర ఐఐటి ముట్టడి వద్దకు ఏబీవీపీ నాయకులు వెళ్తున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు వంగ సంజీవరెడ్డిని ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసేంతవరకు ఏబీవీపీ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని వారు అన్నారు. అరెస్టు చేసి యాచారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## హయత్ నగర్ లో పలు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ, ఎంఎల్ఏ లు



**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 16:**

ఎల్ బి నగర్ నియోజక వర్గం హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీ, వెంకటేశ్వరా కాలనీ, సత్యనారాయణ కాలనీ, మహా గాయత్రి నగర్ నుండి కుమ్మరి కుంట వరకు నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , హయత్ నగర్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డిలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయా కాలనీలలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రజలు. అధికారులు. ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్మెల్సీ వెంకట్ బల్మూర్ గారిని కుర్మ గొంగడి తో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన కనకాల శివాజీ కురుమ



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 16:**

కనకాల శివాజీ కురుమ హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా దానికి సహకరించిన గౌరవ ఏమ్మెల్సీ వెంకట్ బల్మూర్ గారిని శనివారం రోజున కుటుంబ సమేతంగా వారి నివాసంలో కలిసి కుర్మ గొంగడి తో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏమ్మెల్సీ వెంకట్ బల్మూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ పాల్గొన్నారు.

## ఇన్ స్టా లో పరిచయం ప్రేమించకపోతే ఎయిడ్స్ టీకా తో చంపుతా

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు





**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 16:**

తనను ప్రమేంచక పోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇచ్చి చంపేస్తానంటూ తనను తీవ్ర వేధింపులకు గురిచేసిన వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు శని వారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించి వివరాల ప్రకారం ఇన్ స్టా లో పరిచయం అయిన నాగార్జన సాగర్ కు చెందిన విజయ్ అనే యువకుడు తనకు స్నేహం పెరిగి ఫ్రెండ్ గా మారిండు అప్పుడు అతని తో కలిసి దిగిన ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. పైగా ఎయిడ్స్ టీకా ఇచ్చి చంపేస్తానంటూ తనను అనేక రకాలుగా వేధింపులకు గురిచేసి తాను సూసైడ్ చేసుకునే విధంగా చేసుతున్న విజయ్ అనే వ్యక్తి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు, కాగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పల్లా నాగరాజు గౌడ్ తెలిపారు

# ఫీర్జాదిగూడలో ఆయుర్వేద శిబిరం






**మేడిపల్లి వెలుతురు:-**

ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు, ఇది మన జీవనశైలిని మార్చే మార్గం అని బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు.. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ 4వ వార్షికోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.. ఈ మేరకు హెల్త్ క్యాంప్ లో జనరల్ మెడిసిన్స్, బీపి, మధుమేహం, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, గ్యాస్ట్రో, ఈఎన్టీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం ద్వారా పంచకర్మ ఆయుర్వేద వైద్య పద్ధతుల గురించి



ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేయగలవన్నారు.. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చుని వెల్లడించారు.. ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ఆయన.. అనంతరం డా. కే.అంజిరెడ్డి మాట్లాడుతూ... అనవసరంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం కంటే, ఆయుర్వేద వైద్యాన్ని అవలంబించడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు... మన చుట్టూ ఉన్న అనేక రోగాల నుంచి ఉపశమనం పొందాలంటే, ఆయుర్వేద వైద్యాన్ని తీసుకోవడం ఎంతో సులువైనదని వివరించారు... ఇది మనకు ఆరోగ్యంగా ఉండటానికి, ఆనందంగా జీవించటానికి సహాయపడుతుందన్నారు.. ఈ శిబిరంలో సుమారు 250 మంది స్థానికులు పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందన్నారు డాక్టర్. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, విజయ్, మధుసూదన్, మోహన్ రెడ్డి, రాజు, వైద్యులు డా. జయచందర్, డా.ఎస్.అజయ్ దుర్గ ప్రసాద్, డా.బి.శివ, డా.విరాజిత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.. ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందవచ్చన్నారు.. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయపడుతుందని వ్యాఖ్యానించారు.. నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గుదల వంటి సమస్యలను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అవసరమైన ప్రత్యేకమైన చికిత్సలు, ఆయుర్వేదిక ఔషధాలు, మరియు జీవనశైలీ మార్పులు పొందగలుగుతారన్నారు.. ఈ కార్యక్రమానికి వచ్చిన మరో అథిది కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ... మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు.. పురాతన భారతీయ



*భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు పత్రాన్ని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు తుళ్ళ నరసింహ, వసంత గౌడ్ అందజేస్తున్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ , లచ్చిరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం ఎంత గౌరవంగా ఉందని అన్నారు.*

తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 16

## ఎన్ని అడ్డుగోడలు కట్టినా ఉద్యమం ఆగదు: ఏబీవీపీ



**ఉప్పల్ వెలుతురు:**

ఏబీవీపీ ఛలో బాసర పిలుపుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టింది... గత కొంత కాలం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎబీవీపీ కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి ఛలో బాసర ట్రిపుల్ ఐటీ యూనివర్సిటీ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఏబీవీపీ ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్ పోలీస్ అధికార పార్టీ పై మండిపడ్డారు.. చలో బాసర కార్యక్రమానికి వెళ్తున్న పలువురు ఏబీవీపీ కార్యకర్తలను ఉప్పల్ పోలీస్ లు ముందస్తు అరెస్ట్ లు చేశారు.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాసర జ్ఞాన సరస్వతి ఆలయం, నిజామాబాద్, బాసర, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లలో ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తే ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన మండి పడ్డారు.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం సాగిస్తున్న ఏబీవీపీని అనిచివేసేందుకు రాష్ట్ర సర్కారు కుట్రలు




చేస్తుందని ఆయన ఆరోపించారు.. ఎన్ని అడ్డు గోడలు కట్టినా గవర్నమెంట్ వైఫల్యాను ఎండగట్టేందుకు కంకనబద్ధులై ఏబీవీపీ కార్యకర్తలు ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్, రాష్ట్ర టెక్నికల్ సెల్ కొ కన్వీనర్ సచిన్, ఘట్కేసర్ టౌన్ సెక్రెటరీ మనీష్, అరవింద్ తదితరులను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి స్థానిక ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో నిర్భందించారు..

## అడ్డ కూలీల గోస..

**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 16**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎక్స్ రోడ్ వద్దకు అడ్డ కూలీలు సద్ది కట్టుకొని ఉదయం 8 గంటల లోపు అందరూ అక్కడికి చేరుకుంటారు. ఏ యజమాని అయినా వచ్చి తమను పనికి తీసుకెళ్తారేమో అని ఎన్నో ఆశలతో ఎంతోమంది అడ్డ కూలీలు ఎదురు చూస్తుంటారు. రెక్కాడితే కానీ డొక్కాడని అడ్డా కూలీల జీవితాలు శనివారం కారు లో వచ్చిన ఒక యజమానిని చుట్టి ముట్టి పనికి ఎవరిని పిలుస్తారేమో అని ఆశగా ఎదురు చూస్తున్నా అడ్డా కూలీలు.

## 16 డ్రోన్లు స్వాధీనం

**చండీఘడ్, నవంబర్ 16 ( వెలుతురు):**

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద సుమారు 16 డ్రోన్లను బోర్డర్ సెక్యూర్టీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన వారం రోజుల నుంచి ఆ డ్రోన్లను సీజ్ చేశారు. దీనికి తోడు 16 కిలోల మత్తుపదార్థాలను కూడా బీఎస్ఎఫ్ దళాలు పట్టుకున్నాయి. ఆ స్మగ్లింగ్ కేసులో ఇద్దర్ని అరెస్టు చేశారు. నవంబర్ 9 నుంచి 15వ తేదీ వరకు 16 డ్రోన్లను కూల్చివేసినట్లు అధికారులు చెప్పారు. గతంలో ఓ వారంలో అత్యధికంగా 10 డ్రోన్లను సీజ్ చేసేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. అమృత్‌సర్, తార్న్ తరన్, గురుదాస్‌పూర్ సెక్టార్లలో ఆ డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 216 డ్రోన్లను రికవరీ చేశారు. అయితే 2023లో మొత్తం 107 డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ భూభాగం నుంచి ఎగురుతున్న ఆ డ్రోన్లతో నార్కోటిక్ పదార్థాలు, ఆయుధాలు, నకిలీ కరెన్సీ సరఫరా చేస్తున్నారు.

## వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో మకర మండల దీక్ష లను ప్రారంభించిన అరుణ్ గురుస్వామి...

### ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి గురుస్వామి...

**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**

హరిహర సుతుడు, శబరిమల వాసుడు, శ్రీశ్రీశ్రీ అయ్యన్ అయ్యప్ప దేవా స్వామి వారి పవిత్ర మకర మండల దీక్ష నెల ఈ సంవత్సరం 2024 శనివారం నవంబర్ 16 శనివారం నుండి ప్రారంభమైన సందర్భంగా కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష పూజలు అరుణ్ గురు స్వామి చే ఘనంగా ప్రారంభించారు. అయ్యప్ప పరమ భక్తుడు కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, అరుణ్ గురు స్వామి చే అయ్యప్ప మాల ధారణ చేసుకుని భక్తిశ్రద్ధలతో నియమాల తోరణాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మకర మండల దీక్ష ప్రారంభమైన సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులందరినీ కోరుకునేది అందరూ కూడ ఈ దీక్షను మనకు కలిగినంతలో స్వామి వారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని నియమాలతో 41 రోజులు దీక్షను



పాటించి శ్రీ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అలాగే నేటినుంచి అయ్యప్ప స్వాములు అందరికి సౌలభ్యం కోసం కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద (బిక్ష) కార్యక్రమం ప్రారంభమై వచ్చే నెల డిసెంబర్ 31'వ తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. అలాగే అయ్యప్ప స్వామి ఆలయానికి విచ్చేసిన స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.

# రాందేవ్ ఆసుపత్రిలో సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ డే 4వ వార్షికోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**

సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ డే 4వ వార్షికోత్సవాన్ని శనివారం రాందేవ్ రావు హాస్పిటల్ కూకట్పల్లి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఛాయాదేవి (అబ్స్టెట్రిక్అండ్ గైనకాలజీ హెచ్ ఓ డి), డాక్టర్ భవాని దివ్య( పీడియాట్రిక్స్ హెచ్ ఓ డి ) డాక్టర్ మంజుల (కన్సల్టెంట్ గైనకాలజిస్ట్) అర్చనా మోరే, డాక్టర్ ఎన్. యోబు సీఈవో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వారం వద్ద వచ్చే క్యాన్సర్ ని క్యాన్సర్ సర్విక్స్ అంటారనీ 80% కంటే ఎక్కువ హెచ్ పి వి ఇన్ఫెక్షన్ వలన కలుగుతాయని, ఆడవారిలో వచ్చే క్యాన్సర్లో 17% కంటే ఎక్కువగా ఈ గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ అనేది వస్తుందని, ప్రతి 50 మంది మహిళలలో ఒకరికి ఇది వారి జీవితకాలంలో సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మన భారతదేశంలో ప్రతి 8 నిమిషములకు ఒక స్త్రీ ఈ వ్యాధికి బలి అవుతుందని తెలిపారు. దాదాపు 200 మందికి పైగా ప్రతిరోజు ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్స్ లో మూడులో ఒక వంతు మన భారతదేశంలో నమోదవుతున్నాయని తెలిపారు. ఈ వ్యాధిని నిర్మూలించడానికి డబ్ల్యూ హెచ్ ఓ- ఎఫ్ ఓ జి ఎఫ్ ఐ (గైనకాలజిస్ట్ అసోసియేషన్) వారు సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ ప్రోగ్రాంను 17 /11/ 2020లో ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిని 90 -70 -90 ప్రోగ్రాం అంటారనీ 90% మంది 9 నుంచి 14 సంవత్సరముల లోపు బాలికలకు ఈ వ్యాక్సినేషన్ ఇప్పించడం, 70 శాతం మంది



మహిళలు క్యాన్సర్ సర్వీస్ స్క్రీనింగ్ పాప్ స్మీర్ హెచ్ పి వి చేయించుకోవడం, 90% మంది స్క్రీనింగ్ ద్వారా బయటపడ్డ మహిళలకు సులువుగా ట్రీట్మెంట్ ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాందేవ్ రావ్ హాస్పటల్ నందు తొమ్మిది నుంచి 14 సంవత్సరముల లోపు వయసు కలిగిన బాలికలకు వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సర కాలం నుండి ఇప్పటివరకు 1500 పైగా ఫ్రీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది ఇది కాకుండా 30 నుంచి 65 సంవత్సరముల మహిళలకు స్క్రీనింగ్ చేయడం జరుగుతుందనీ ఇప్పటివరకు 200 మంది పైగా మహిళలకు స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగిందని, అవసరమైన వారికి కాల్పోస్కోపీ ద్వారా బయాప్సీ తీయడం జరుగుతుందనీ తెలియజేశారు. దీనితోపాటు థర్మో అబ్లేషన్ లాంటి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. అనంతరం డాక్టర్ భవాని దివ్య మాట్లాడుతూ 0.5 ఎంఎల్ వాక్సిన్ తీసుకోవడం వలన జీవితమంతా సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చునని వివరించారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ కాల్ పోస్కోపి టెస్టింగ్ గురించి మామోగ్రామ్ గురించి వివరించారు. అర్చన మోరే మాట్లాడుతూ 9 నుంచి 14 సంవత్సరముల లోపు ఆడపిల్లలు అందరూ కూడా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. వాళ్ల కుటుంబాలకు కూడా అవగాహన కల్పించాలని వివరించారు. డాక్టర్ యోబు మాట్లాడుతూ ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ వాక్సిన్ తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని, రాందేవ్ రావ్ హాస్పటల్ పెద్ద ఎత్తున సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని వివరించారు. డిసెంబర్ 10వ తేదీన 250 మంది పిల్లలకు ఫ్రీ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రివెన్షన్ ,ఎర్లీ డిటెక్షన్ ,ఎర్లీ ట్రీట్మెంట్ ద్వారా సమాజం నుంచి సర్వైకల్ క్యాన్సర్ని పూర్తిగా నిర్మూలించడం ముఖ్య ఉద్దేశం అని ఈ సందర్భంగా డాక్టర్ యోబు తెలిపారు.

## చౌటుప్పల్ కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన ఎంఎల్ ఏ రాజగోపాల్ రెడ్డి



**వెలుతురు, చౌటుప్పల్, నవంబర్ 16:**
యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం – చౌటుప్పల్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణము బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కంఠమహేశ్వర స్వామి సురమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గౌడ్ల కుల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఎంపీడీవో ల ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ..



**వెలుతురు న్యూస్ నూతనకల్ నవంబర్ 16**
మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాలధారణ స్వాములకు ప్రతినిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, గురు స్వాములు కాముని సత్యనారాయణ,చూడి మధుసూదన్ రెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి తీగల శ్రీనివాసరెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,కళ్లెం కృష్ణారెడ్డి,, కళ్లెం శంభా రెడ్డి,బద్దం ప్రశాంత్ రెడ్డి, కాముని కిరణ్ కుమార్, దేవరకొండ సాయి,గడ్డం మహేష్,గునగంటి మహేందర్, మారగాని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్,లింగాల రామచంద్రయ్య, వెంకన్న ,అంజి, లింగమూర్తి, మల్లేష్, మధు వెంకటయ్య తదితర స్వాములు పాల్గొన్నారు.

## నువ్వు మంచి డాక్టర్ కావాలి..

**లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేత...**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 16**
శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్ నందు మెడికో విద్యార్థిని శిగ గౌతమికి లక్ష చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్, శిగ గౌతమి గురించి పేపర్లలో వచ్చిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్. తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి నిట్ పరీక్ష రాయగా ఎంబిబిఎస్ సీటుకు ఎంపిక అయ్యింది, తల్లిదండ్రి లేకపోయినా తాతా నాయనమ్మ సహకారంతో తను కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆమె బాగా చదవాలని మంచి డాక్టర్ అవ్వాలని ఆశయంతో కలెక్టర్ ప్రభుత్వం తరపున ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుకొని మంచి డాక్టర్ గా పేరు పొందాలని ఆశీర్వదించారు.

## డ్రైవర్ లేని కారులా జీరో అవర్

**టిడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్**

**అమరావతి,నవంబర్16( వెలుతురు):**
జీరో అవర్‌లో లేవనెత్తే అంశాలను మంత్రులు నోట్ చేసుకుని, తరవాత సదరు సభ్యుడికి సమాధానం పంపుతారు. కానీ విచిత్రంగా అధికార టిడిపికి చెందిన ఎమ్మెల్యే ఒకరు దీనిపై విమర్శలు గుప్పించారు. జీరో అవర్‌పై ఏపీ శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి. జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీంతో సమస్యలను తాను రాసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారమిస్తామని చెప్పారు. మరోవైపు కూన రవి కుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్ల ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చమక్కులు విసిరారు.

# కాలుష్యరహిత సమాజం కోసం పాటుపడాలి

## - ఎంఎల్ ఏ రాజగోపాల్ రెడ్డి

**వెలుతురు, చౌటుప్పల్, నవంబర్ 16:**
కాలుష్య రహిత సమాజం కోసం అందరు పాటు పడాలని మునుగోడు ఎంఎల్ ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శని వారం నాడు ఆయన చౌటుప్పల్ మండలం మల్కాపూర్ ఇండిస్ట్రాయల్ పార్కు లో ఏర్పాటు చేసిన రమణి క్యారీ బ్యాగ్స్ ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన శేరీ లింగంపల్లి ఎంఎల్ ఏ అరికేపూడి గాంధీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణానికి మేలు చేసే పరిశ్రమలు స్థాపించాలని అటువంటి వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజక వర్గం,చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం జరుగడం చాలా సంతోషంగా ఉందని ఎంఎల్ ఏ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ ఏ లు కాలుష్య రహిత పర్యావరణహిత క్యారీ బ్యాగ్స్ ఉత్పత్తి చేసే రమణి ఇండస్ట్రీస్ ని ప్రారంభించడం సంతోషంగా



ఉందన్నారు,ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి,అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, రమణి క్యారీ బ్యాగ్స్ ఉత్పత్తి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్- 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.**

**- పరీక్షా కేంద్రం అడ్రస్ ను ముందుగానే సూచుకోవాలి.**

**- నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రానికి రావాలి.**

**- ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తెచ్చుకోవద్దు.**

**- పరీక్ష కేంద్రాల వద్ద 163 BNSS (144 సెక్షన్) అమలు**

**సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా..**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 16**
ఆదివారం, సోమవారం రెండు రోజులు పాటు జరిగే గ్రూప్–3 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి, ఈ కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దు అని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదు అన్నారు. కాళ్లకు షూ వేసుకోవద్దు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, వాహనాలు వేగంగా నడపవద్దు అన్నారు. ముందుగా బయలుదేరి ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షా వ్రాయాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపినారు.

# ఒలంపియాడ్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

**మేడిపల్లి, వెలుతురు:–**
బోడుప్పల్లోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ" హించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ..సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరానికి తెలియజేయడం కోసం ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.మానవ శరీరం యంత్రం లాంటిదని, ఇంధనం లేకపోతే యంత్రం ఎలా పనిచేయలేదో..అలాగే మానవ శరీరం కూడా ఆహారం లేకపోతే పని చేయడం ఆధునిక జీవన శైలి కారణంగా ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటున్నామో నియంత్రణ లేకుండా పోయిందన్నారు.ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ వేడుకల్లో సుమారు రెండువందల మంది ఒకటవ తరగతి నుంచి తొమ్మిది వరకు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని వందరకాల ఆహార పదార్థాలను.50కి పైగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అల్పాహారం, పండ్లు, మధ్యాహ్నభోజనం,స్వీట్లు తదితర తినుబండారాలను తీసుకొచ్చారు.ఫుడ్ ఫెస్టివల్ను తిలకించేందుకు విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు, పరిసరకాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సామ




అశోక్ రెడ్డి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.8వ తరగతి విద్యార్థినులు సంహిత,మహిజలు మొదటి బహుమతిని సాధించుకోగా,తొమ్మిదవ తరగతి విద్యార్థులు వెంకటకృష్ణ,ప్రణవ్ ఆదిత్యలు ద్వితీయ బహుమతిని,తృతీయ బ హుమతిని తొమ్మిదో తరగతి విద్యార్థినులు చైత్ర,మాధురిలు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి.డైరెక్టర్ సామ అశోక్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, కోటి రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరికరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహరిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా అతి త్వరలో మొదలుపెడతారని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న



ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, భాస్కర్, మల్లేష్, యాదగిరి, అగ్రవాసు, ఫారూఖ్, ఖలీమ్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, బాబు నాయక్, నాగరాజు, సాయి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు...

**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**



అల్విన్ కాలిలోని ఈస్ట్ సాయి నగర్ లోని సాయిబాబా మందిరంలో కార్తీక పౌర్ణమి పూజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పదివేల దీపాలతో అంగరంగ వైభవంగా పౌర్ణమి పూజలు చేశారు. వేకువజాము నుంచే మహిళలు ఆలయానికి చేరుకుని కార్తీక దీపారాధనలు చేశారు. సాయిబాబా మందిరం అధ్యక్షులు ఎన్ కపిల్ రాజు



సతీమణి సువర్ణ దంపతుల అధ్యక్షతన సురభి రమేష్ రావు ఆధ్వర్యంలో సుభాష్ రెడ్డి, సుబ్బారెడ్డి ,భద్రాచరి ,రమా రెడ్డి శారద, దేవస్థానం ప్రధాన అర్చకులు పవన్ కుమార్ చార్యులు సమక్షంలో వందల మంది భక్తులతో దీపోత్సవం చేయించారు. సందర్భంగా ఆలయాల్లో భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత....



**కూకట్ పల్లి నవంబర్ 16 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం తన క్యాంపు కార్యాలయములో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. కూకట్ పల్లి నియోజక వర్గం అల్లాపూర్ డివిజన్ కు చెందిన టి సుదర్శన్ బాబు కి సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా మూడు లక్షల 50 వేల రూపాయలు మంజూరు కాగా చెక్కును బాధితునికి ఎమ్మెల్యే కృష్ణారావు అందచేశారు.

## లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

**మరె 8మంది అరెస్ట్..కలెక్టర్‌కు అదనపు భద్రత**

**వికారాబాద్,నవంబర్16( వెలుతురు):**
లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

## అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోంది

**అర్ష్ దల్లా అరెస్టుపై భారత అధికారులతో చర్చిస్తున్నాం**

**కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ వెల్లడి**

**న్యూఢిల్లీ, నవంబర్ 16( వెలుతురు):**
భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించిన ఖలిస్థానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లా ను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ శాఖ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక మంత్రివర్గ సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని..కాబట్టి ఆ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు.అక్టోబరు 27, 28న మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిపిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలుకేసులను జాతీయ విచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తు తెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.

## బిజెపిని గెలిపిస్తే వనరుల దోపిడీ

**ప్రచారంలో సిపిఎం నేత బృందాకారత్**



**రాంచి,నవంబర్16( వెలుతురు):**
జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. సిపిఎం అభ్యర్థి లఖన్ లాల్ మండల్‌కు మద్దతుగా జమ్తాడ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బృందాకరత్ ప్రసంగించారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చౌరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో నిత్య వనరులను కాపాడుతూ వస్తున్న సిపిఎంను గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బృందాకరత్ అన్నారు.

# ఉత్తర్‌ప్రదేశ్ రోడ్డు ప్రమాదం

## నవదంపతులతో మరో ఐదుగురు మృతి



**బిజ్నోర్, నవంబర్ 16 (వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతిచెందారు. వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో.. ఆటోను కారు ఢీకొన్నది. కారు ఢీకొన్న తర్వాత.. సమీపంలో ఉన్న విద్యుత్త స్తంభాన్ని ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్-నైనిటాల్ హైవేపై ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోరిక్షాలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడిపోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడిక్కడే మృతిచెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళు ్తండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.

# ఉద్యమ స్ఫూర్తిని నింపిన చంద్ర రాజేశ్వరరావు



**విజయవాడ, నవంబర్ 16 (వెలుతురు):**
ఎందరిలోనో ఉద్యమ స్ఫూర్తిని చంద్రరాజేశ్వరరావు నింపారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రజతోత్సవ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు దున్నే వారిది భూమి అన్న నినాదంతో పోరాడారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేశారన్నారు. లక్షలాది మంది ఎర్ర సైన్యాన్ని తయారు చేశారని తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు ఒక లెజండ్రీ అంటూ కొనియాడారు. భారతదేశం ముక్కలు కాకుండా , దేశ సమైక్యత కోసం కృషి చేశారని తెలిపారు. చివరి రోజుల్లో ఆయన ఆరోగ్యం బాగా క్షీణించిందన్నారు. చనిపోవడానికి మెరుక్యూ ఇంజక్షన్ అడిగితే... కమిటీ అంగీకరించ లేదన్నారు. యన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కొండాపూర్‌లో ఐదు ఎకరాలు కేటాయించారని.. అక్కడ వృద్దుల ఆశ్రమం ఇప్పుడు నడుపుతున్నారని చెప్పారు. 145 మంది వృద్దులు ఇప్పుడు అక్కడ ఉన్నారన్నారు. మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రం నడుపుతున్నారని చెప్పారు. సీఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని నారాయణ పేర్కొన్నారు.

# ఆర్జీయూకేటీ వద్ద మూడెంచల భద్రత

## వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలించిన ఏబీవీపీ కార్యకర్తలు

**బాసర, నవంబర్ 16 (వెలుతురు):**
విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటు న్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 11న ఆర్జీయూకేటీలో పీయూసీ సెకండియర్ చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం ఉదయం తోటి విద్యార్థినులు టిఫిన్ చేయడానికి పిలువగా రానని చెప్పింది. అనంతరం అరగంట తర్వాత తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. కాగా, విద్యార్థిని గదిలో పోలీసులు ఓ లేఖను స్వాధీనం చేసుకున్నారు. అయితే తమ కుమార్తే బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. స్వాతిప్రియ రూమ్‌లో ఉంటున్న స్నేహితురాలికి, మరో విద్యార్థికి గొడవ జరిగిందని, దీనిపై తమ కూతురు గట్టిగా మాట్లాడితే ఆ విద్యార్థి ఆమెను బెదిరించాదన్నారు. ఈ విషయమై తాము అధికారులకు ఫిర్యాదు చేశామని, తర్వాత అతడిని సస్పెండ్ కూడా చేశారన్నారు. ఆ విద్యార్థి బెదిరిస్తున్నా అధికారులు పట్టించుకోనందువల్లే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకున్నదని ఆరోపించారు. అయితే ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలంటూ విద్యాలయం వద్ద ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు. వారిపై భద్రతా సిబ్బంది దాడిచేయడంతో పలువురికి గాయాలయ్యాయి. దీనికి నిరసగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు ఏబీవీపీ పిలుపునిచ్చింది.

# కేశినేని చిన్నిపై అప్పుడే వ్యతిరేకతా?

**విజయవాడ, నవంబర్ 16 (వెలుతురు):**
రాష్ట్రం మొత్తం వైసీపీ గాలివీచినా 2019లో విజయవాడ లోక్‌సభ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది .. 2014, 19 ఎన్నికల్లో కేశినేని నాని టీడీపీ ఎంపీగా గెలిచారు . రెండో సారి గెలిచినప్పుడు తన షార్ట్ టెంపర్‌తో పార్టీలో అందరికీ దూరమయ్యారు. తన తమ్ముడు కేశినేని చిన్నికి పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందన్న కోపం.. మరోసారి తనకు టికెట్ దక్కదన్న అక్కసులో పార్టీపై తిరుగుబాటు చేసి .. హడావుడిగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిపోయారు. విజయవాడ ఎంపీగా వైసీపీకి సరైన అభ్యర్థి లేకపోవడంతో కేశినేని నానినే వారికి దిక్కయ్యారు..టీడీపీ నుంచి అనుకున్నట్లుగానే నాని తమ్ముడు కేశినేని చిన్ని టికెట్ దక్కించుకుని అన్నపై ఘన విజయం నమోదు చేశారు. దాంతో నాని రాజకీయ సన్యాసం ప్రకటించడంతో బెజవాడ పాలిటిక్స్‌లో ఆయన అధ్యయనం ముగిసింది. విజయవాడ తమ్ముళ్లు పార్టీకి కేశినేని నాని తలనొప్పి వదిలిందని ఆనందపడుతుంటే.. ఇప్పుడు ఎలాంటి రాజకీయ అనుభవం లేని కేశినేని చిన్ని వారికి తలనొప్పిగా తయారయ్యారంట.విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీనే గెలిచింది. ఇప్పుడు ఇదే పెద్ద సమస్యగా మారిందంట.. ఏడుగురు ఎమ్మెల్యేలతో ఎంపీ చిన్నికి ఏదో రకమైన వివాదం కొనసాగుతోందట. తాను ఎంపీనని వందల కోట్లు ఖర్చుపెట్టి మిమ్మల్ని గెలిపించుకొని, తాను గెలిచానని.. కాబట్టి తాను చెప్పిందే చేయాలని చిన్ని హుకుం జరీ చేశారంట. జగ్గయ్యపేట, నందిగామ తిరువూరు, మైలవరం నియోజకవర్గం నేతలతో ఇసుక విషయమై ఎంపీ అవలంభిస్తున్న వైఖరి వివాదాస్పదంగా తయారైంది.కేశినేని పేరుతో ఆ నియోజకవర్గాల్లో పెద్ద పెద్ద లారీలు ఇసుక అక్రమ రవాణా



చేస్తున్నాయంట. ప్రతి లారీపై కేశినేని అని రాసి మరి ఇసుకను పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారని.. కనీసం ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వకుండా వారితో కోఆర్డినేషన్ చేసుకోకుండా ఎంపీ చిన్ని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. దీంతో ఎమ్మెల్యేలు ఇటీవల అధినేతకి ఫిర్యాదు కూడా చేశారు.. దానిపై విచారణ జరిపించి మాట్లాడదామని చంద్రబాబు భరోసా ఇచ్చారంటున్నారు.ఎన్నికల ముగిసే వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరితో కలసి మెలసి తిరిగిన కేశినేని చిన్ని.. గెలిచిన తర్వాత ఒక కోటరిని ఏర్పాటు చేసుకొని దాంతో లోక్‌సభ సెగ్మెంట్‌ని శాసించాలని చూస్తున్నారంట. కార్యకర్తలు, నేతలు ఆయన్ని కలవాలంటే కోటరీ పర్మిషన్ తీసుకోవాలంట.. తిరుపతి వెంకన్న దర్శనం అన్న అవుతుందేమో కానీ విజయవాడ ఎంపీ దర్శనం కావట్లేదని పార్లమెంటు పరిధిలోని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గెలిచే వరకు నేనే మీరు మీరే నేను అన్న చిన్ని.. గెలిచిన తర్వాత మాత్రం ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక ఇన్చార్జిని.. వారందరినీ కోఆర్డినేట్ చేయడం కోసం పార్లమెంట్ ఆఫీసులో మరికొందరితో ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి కార్యకర్తలకి అందుబాటులో లేకుండా పోయారంట. విజయవాడ నగరంలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒకచోట బిజెపి గెలిచింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలతో ఆశించిన స్థాయిలో ఎంపీ కి సత్సంబంధాలు లేకుండా పోయాయి.. ఏ కార్యక్రమమైనా ఎవరికి వారే చేసుకుంటున్నారు.ఇటీవల జరిగిన మద్యం టెండర్ల విషయంలో ఎమ్మెల్యేలకు, ఎంపీకి మధ్య బేధాభిప్రాయాలు వచ్చినట్లు బెజవాడలో చర్చ నడుస్తుంది.. తనపై చంద్రబాబుకి లేనిపోని ఫిర్యాదులు చేశారని చిన్ని పై సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా తీవ్ర అసంతృప్తితో ఉన్నారంట. ఇటీవల బెజవాడ వరదల సమయంలో చిన్ని చెప్పిందాన్ని బేస్ చేసుకుని అధికారులు, ప్రజల సమక్షంలో ఉమాపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక వెస్ట్ బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరితో కూడా చిన్నికి సత్సంబంధాలు లేవంట .. సూపర్ సీనియర్ అవ్వడంతో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తో మాత్రం అంతోఇంతో సయోధ్య కొనసాగిస్తున్నాంటున్నారు.2019లో వైసిపి గాలిలో కూడా టీడీపీని గెలిపించుకున్న బెజవాడ పై పార్టీ పెద్దలు ఫోకస్ చేయాలని లేకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కార్యకర్తలు అంటున్నారు. వైసీపీ కార్పొరేటర్ లని చేర్చుకునే విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరగకుండా ఎంపీ నేరుగా చేర్చుకున్నారంట. అదే విభేదాలన్నిటీ ప్రధాన కారణమన్న వాదన వినిపిస్తుంది. మరి ఈ జూనియర్ కేశినేని తలనొప్పిని టీడీపీ పెద్దలు ఎలా సరిచేస్తారో చూడాలి.

# తూతూ మంత్రంగా సర్వే..




**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
తెలంగాణలో వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలను కూడా అడుగుతుండటంతో వాటిని చెప్పేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారు. ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు. కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది. దీంతో కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది. సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఫోన్ నెంబర్లు ఇచ్చేందుకు ఎక్కువ మంది ప్రజలు నిరాకరిస్తున్నట్లు ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. అదే సమయంలో ఆస్తుల వివరాలను కూడా చెప్పేందుకు ముందుకు రావడం లేదు. ఆస్తుల వివరాలను తీసుకుని మీరు ఏం చేసుకుంటారన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. కొందరయితే నేరుగా తాము ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేది లేదని ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. మరికొందరు మాత్రం సమాధానాలను దాటవేసేందుకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమగ్ర సర్వే కారణంగా తమకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతాయోమోనన్న భయం ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అదేసమయంలో రేషన్ కార్డులను కూడా తొలగిస్తారన్న ప్రచారంతో పూర్తి సమాచారం చెప్పేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఒకటి కాదు రెండు కాదు.. 75 ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది. బీసీ డిక్లరేషన్ అయితే తమకు ఈ సర్వే వల్ల ఏం లాభం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నవంబరు 6వ తేదీ నుంచి కులగణన సర్వేచేపట్టినా ఇప్పటి వరకూ పెద్దగా సర్వే ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణం బీసీ కులగణన చేపడితే తమ వివరాలను ఎందుకు సేకరిస్తున్నారన్న ప్రశ్నలకు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.ఇరవై ఆరు రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని తెలిసినప్పటికీ ప్రజలు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తమకు ఏమాత్రం లాభం లేనిసర్వేకు ఎందుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

**సమాచారం సేకరించేందుకు వెళ్లిన వారిపై జనం గరం!:**
కులగణన అంటూ ప్రభుత్వం.. అయితే అన్ని వివరాలు ఎందుకని ప్రజలు.. ఇలా తెలంగాణ సర్కార్ చేపట్టిన సర్వేకు కష్టాలు తప్పడం లేదు. కులగణన పేరుతో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు అడగడంపై పబ్లిక్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే కోసం రూపొందించిన ఫార్మాట్ విషయంలో అభ్యంతరాలు తెలుపుతున్నారు జనాలు. సర్వే ఫామ్‌లో నేరుగా 56 ప్రశ్నలు ఉన్నాయి. సబ్‌గా టైటిల్‌గా ఉన్న ప్రశ్నలు లెక్కిస్తే 70కి పైగా అవుతున్నాయి. ఈ ప్రశ్నల్లో చాలావరకు వ్యక్తిగత సమాచారాన్ని అడగటంపై ప్రజలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఆస్తులు..ఉద్యోగస్తుల జీతభత్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండటంపై పబ్లిక్ మండిపడుతున్నారు. అన్ని వివరాలు ఎందుకు ఇవ్వాలంటూ ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా కాన్ఫిడెన్షియల్‌గా ఉండే ఆస్తులను ఎలా బహిర్గతం చేస్తామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు, జీతభత్యాల వివరాలను పూర్తిగా చెప్తే ఏమవుతుందో అని భయం వెంటాడుతోంది. మరోవైపు ఈ పూర్తి సమగ్ర సమాచారంతో..ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తారేమోనని అనుమానం వ్యక్తమవుతోంది.వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులకు అనర్హత విధిస్తారేమోనన్న ఆందోళనలో ఉన్నారు జనం. అందుకే సర్వే విషయంలో ప్రజల నుంచి అంత సానుకూలత వ్యక్తం కావడం లేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఉండగానే మళ్లీ కొత్తగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కుల సర్వేనే చేయాలనుకుంటే ఈ వ్యక్తిగత ఆదాయానికి సంబంధించిన ప్రశ్నలు ఏంటి అంటూ నిలదీస్తున్నారు.కులగణన పేరుతో చేస్తున్న ఇంటింటి సర్వేపై ప్రజల నుంచి భిన్నమైన వాదన వినిపిస్తుండటంతో సర్కారు పెద్దలు రంగంలోకి దిగుతున్నారు. బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సర్వే పట్ల ప్రజలు అనుమానం పడాల్సిన అవసరం లేదంటూ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు.మంత్రి హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్‌తో కలసి స్వయంగా సర్వేలో పాల్గొని వివరాలు నమోదు చేశారు. ప్రజా ప్రతినిధులు ఇంటింటి కుటుంబ సర్వేలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. సర్వే ద్వారా మీ కుల బలమెందో తెలిస్తే సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వేకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు.ప్రభుత్వం వివరణ ఎలా ఉన్నా.. ప్రజలు మాత్రం ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు చెప్పడం లేదు. కొందరు అయితే కనీస వివరాలు ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు, జీతాలు, అకౌంట్ నెంబర్లు, ఆస్తుల వివరాలు అడగటం వెనక ఏదో కహాని ఉందని మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలనే అమలు చేయకుండా ఇప్పటికే వస్తున్న పథకాలకు కోత పెట్టే కుట్ర జరుగుతుందంటూ జనం తిట్లదండకం అందుకుంటున్నారు. వ్యక్తిగత ఆస్తులు ఆదాయం వంటి అంశాలను సర్వే నుంచి పక్కన పెట్టాలని కోరుతున్నారు.ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలను కూడా ప్రజల్లో పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదట. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు ఇష్టమనిపిస్తే సమాధానం చెప్తున్నారట. లేకపోతే లైట్ తీసుకుంటున్నారట. కొందరు అయితే అన్ని వివరాలు ఇస్తున్నారు. ఇదేంటి సర్వే అన్నప్పుడు అందరి దగ్గర అన్ని వివరాలు తీసుకోవాలి కదా. కొందరు వివరాలు ఇవ్వడం లేదు. మరికొందరి దగ్గర అన్ని వివరాలు తీసుకుంటున్నారు ఇదెక్కడ లెక్క అంటూ పబ్లిక్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వే కష్టాలను ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# కాషాయ దళపతి రేసులో నలుగురు

**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ నలుగురు నేతల లాబీయింగ్.. సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో కనిపిస్తోంది. అయితే రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే నలుగురు నేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరు అవుతారనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ గా పనిచేసి.. ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతోన్న బండి సంజయ్ కు మరోసారి పార్టీ అధ్యక్ష పగ్గాలు




దక్కుతాయనే టాక్ వినిపిస్తోంది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక పార్టీలో జోష్ వచ్చిందంటున్నారు ఆ పార్టీ నేతలు. ఆయన ఆధ్వర్యంలోనే దుబ్బాక, హుజురాబాద్ బైపోల్ లో విజయంతో పాటు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటామంటున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడిన నేతగా సంజయ్ కు క్యాడర్లో గుర్తింపు ఉంది. ఇప్పుడు మళ్లీ గ్రేటర్ ఎన్నికలు వస్తుండటంతో పాటు పార్టీ అధికారంలోకి వచ్చేంత పటిష్టం కావాలంటే సంజయ్ ను అధ్యక్షుడిని చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయాలున్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు సడెన్ గా ఆయనను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడంతో బీజేపీ క్యాడర్ నిరుత్సాహానికి గురైంది. కట్టర్ బీజేపీ నేతగా.. మాస్ లీడర్ గా సంజయ్ కు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనను తప్పించడం వల్ల జరిగిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకోవాలంటే తిరిగి మళ్లీ సంజయ్ నే ప్రెసిడెంట్ చేయాలన్న వాదన వినిపిస్తోంది.ఇక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. బండి సంజయ్ ని అధ్యక్షుడిగా తప్పించి.. కిషన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చే సమయంలోనే ఈటల ప్రెసిడెంట్ అవుతారని చర్చ జరిగింది. కానీ ఆయనకు బాధ్యతలు ఇవ్వలేదు. అయితే ఈటల రాజేందర్ ని పార్టీ ప్రెసిడెంట్ చేస్తే బీసీకి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని పార్టీ భావిస్తున్నట్లు టాక్.ఇక మరో నేత.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నారు. ఆయన బీజేపీలో పుట్టి పెరిగిన నేత కాకపోయినా..ఆ పార్టీలో చేరగానే.. సిద్ధాంతాలను అడాప్ట్ చేసుకుని..ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నేతలా పార్టీ కోసం గళం వినిపిస్తుంటారు. అంతేకాదు ప్రశ్నించే గొంతుగా రఘునందన్ కు ప్రజల్లో గుర్తింపు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దుబ్బాకలో ఓడినా పట్టుబట్టి మెదక్ ఎంపీ టికెట్ తెచ్చుకుని గెలిచి సత్తా చాటారు రఘునందన్. ఇప్పుడు అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే.. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన చెప్తున్నట్లు తెలుస్తోంది.బీజేపీ సీనియర్ లీడర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు కూడా పార్టీ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఆయన పార్టీలో మొదటినుండి ఉన్న సీనియర్ నేత. గ్రేటర్ బీజేపీ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం ఉంది. ఒకవేళ ఆయనకు పార్టీ ప్రెసిడెంట్ పగ్గాలు అప్పగిస్తే..ఎలా ఉంటుందని కూడా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా కాషాయ దళపతి రేసులో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..సామాజిక సమీకరణాలు..రాజకీయ పరిస్థితులపై లెక్కలు వేసుకుంటుందట పార్టీ హైకమాండ్. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే దానిపై కసరత్తు చేస్తుందట. అధిష్టానం ఆలోచన ఎలా ఉన్నా నేతల లాబీయింగ్ మాత్రం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి బీజేపీ హైకమాండ్ ఎలాంటి ముగింపు ఇస్తుందో చూడాలి.

# జగన్ ప్రభుత్వంలో 43 మంది ఆత్మహత్య

## జగన్ హయాంలో రాక్షస పాలన

### ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



**అమరావతి, నవంబర్ 16 (వెలుతురు):**
జగన్ పాలనలో రాక్షస పాలన సాగిందని, ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. శనివారం ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాకపోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. “1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీ కి వస్తాడా అని ఎదురు చూస్తున్న... పిలిపించండి. 2019-24 వరకు రాక్షస పాలన జరిగింది” అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్ పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5 లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతో పాటు ఏపీ ప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టిడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4 లక్షల 54 వేల 706 ఇళ్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్లు గ్రాంట్ అయితే.. నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్లు క్యాన్సిర్ చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

## సామ్యాజిక సర్వేను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 16:**
మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక సర్వేను జడ్పీ సీఈఓ ఎల్లయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వే విధానాన్ని పరీక్షించారు. అప్పాజిపల్లి లో సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు సాయికుమార్, రాజశేఖర్ లు సేకరించిన సర్వే వివరాలను, సర్వే ఫారాన్ని పరిశీలించారు. వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ తో పాటు కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం గుంజేట్టి గ్రామంలో శుక్రవారం సాయంత్రం శివాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని దీపారాధన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దీపోత్సవం లో భాగంగా ఆలయంలోని శివలింగాలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో న్యాల్కల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, శివశంకర్ పాటిల్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 16:**
మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కన్నెబోయిన యేసు ఇటీవల అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రఘువీర రెడ్డి అంత్యక్రియల కోరకు బాధిత కుటుంబానికి శనివారం రూపాయలు 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. కాగా ఈ నగదును మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ బూత్ అద్యక్షులు పెద్దోళ్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి గంగాయాల యాదగిరి, సంగమేశ్వర్, శేకులు, నర్సింలు, తదితరులు ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఔరంగనగర్ గ్రామంలో వైభవంగా జరుగుతున్న (హజ్రత్ సిద్ద పీర్) జాతర ఉత్సవాల్లో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొని దర్గాను దర్శించుకొని ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, దర్గా కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్గా కమిటీ సభ్యులు ఆయనకు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొగడంపల్లీ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్, మాజీ యం.పి.టి.సి గోవర్ధన్ రెడ్డి, బి.గోపాల్, హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్, న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, గౌసోద్దిన్ పటేల్, జుబేర్ అడ్వకేట్, నిజాం, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# కార్పొరేషన్ పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలి

**కోటి నాలుగు లక్షల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాల ప్రారంభం**

**రామగుండం కార్పొరేషన్ లో నూతన వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,ఏం.ఎల్. ఏ.**

**గోదావరిఖని, వెలుతురు , నవంబర్ -16:-**
రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు సామాగ్రిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 ట్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను ప్రారంభించుకున్నామని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో



నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు, సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని అన్నారు. మన నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సిం గ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రామగుండం నగరం శుద్ధిగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుధ్య సిబ్బందితో పాటు మనము మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చే వరకు సిపిఐ పార్టీ భూ పోరాటం ఆగదు

**ఇండ్లు లేని పేద ప్రజలు భూ దాన్, ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలి..**

**బి ఆర్ ఎస్ పాలనలో వేలాది ఎకరాల భూ దాన్ స్థలాలు అన్యాక్రాంతాం అయ్యాయి...**

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఈ. టీ. నర్సింహా**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో భూ దాన్ స్థలాలను ఫామ్ హౌస్ లకు, హోటల్స్ లకు, భూ వ్యాపారం చేసుకోవడానికి ఇవ్వడం జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఈ.టి.నర్సింహ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని భారత్ నగర్ లో ఇండ్ల స్థలల కొరకై శనివారం సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు అధ్యక్షత శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఈ. టీ. నర్సింహా, జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ. టీ. నర్సింహా మాట్లాడుతూ... జహీరాబాద్ ప్రాంతంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎన్నో దఫాలుగా స్థానిక మండల రెవిన్యూ అధికారికి, రెవిన్యూ డివిజన్ అధికారికి, మునిసిపల్ మున్సిపల్ కమీషనర్ కు అలాగే సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు సమర్పించిన అధికారులో చలనం లేదని ఆయన అన్నారు. బీద బడుగు బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాలు లేవని ఒకే కుటుంబంలో ముగ్గురు. నలుగురు అన్న తమ్ముళ్లు జీవిస్తున్నారని వారికి ఏటువంటి



ఆధారం లేదని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు గా రాష్ట్రన్ని పరిపాలించింది కానీ ఏ ఒకరికి ఇంటి స్థలం ఇవ్వలేదని, ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డ్ కానీ, ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. అందుకనే కేసీఆర్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని అన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఎలి అంత భష్టు పట్టించారాని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన పని అయిపోయిందని ప్రజలు ఆయన్ని ఇంటికి పంపడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఇందిరమ్మ ఇళ్ళు గాని, ఇళ్ళ పట్టాలు గాని బీదవారికి ఇస్తారని నమ్మకం ప్రజల్లో ఉంటుందని అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. సిపిఐ పార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపివారిపై ఒత్తిడి తెచ్చి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో హామీలను ఇచ్చిందో వాటిని తూచా తప్పకుండా పాటించి రాష్ట్ర ప్రజలకు కావలసిన సదుపాయాలను కల్పించే విధంగా కృషి చేస్తుందని, పోరాటం చేస్తుందని హామీచ్చారు. అదేవిదంగా పేదలకు ఎర్ర జండా ఎల్లపుడు అండగా ఉంటుందని ఆయన హామీచ్చారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి జలలొద్దిన్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలోని గతంలో భరత్ నగర్ లో ఇండ్ల స్థలాలు కామ్రేడ్ మంజూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎర్ర జండాలు పట్టి గుడిసెలు వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతామని, పేద ప్రజలకు అండగా ఉంటామని ఆయన హామీచ్చారు. ఈ కార్యక్రమాలో అజారొద్దీన్, అఫ్జల్, మైనోద్దీన్, అశ్వాఖ్ హుస్సేన్, మహేబూబ్, తాజుద్దీన్, ఏసురత్నం, రూబినా, పూజ తదితరులు పాల్గొన్నారు.



# గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రా దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి... ఇద్దరికీ తీవ్ర గాయాలు..**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
సంగారెడ్డి జిల్లాలోని 65వ జాతీయ రహదారిపై జహీరాబాద్ బైపాస్ రోడ్డులో ఆదర్శనగర్ మలుపు లో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు డివైడర్ కల్వర్టును ఢీకొట్టడంతో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ లోని సూరారం శివాలయం నగర్ కాలనీకి చెందిన సురేష్, శివకుమార్, నరసింహారావు ఆయన కుమారుడు మనోజ్ కార్తీక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతిచెందగా సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా నరసింహారావు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన శివకుమార్, మనోజ్ లను జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. వారిద్దరూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స





పొందుతున్నారు. మహారాష్ట్రలోని గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి దర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి నిద్రలోకి జారుకోవడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న జహీరాబాద్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ జహీరాబాద్ డిపోను సందర్శించిన రీజినల్ డిప్యూటీ మేనేజర్..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిపో లో డిప్యూటీ రీజనల్ మేనేజర్ జోష్ణ శనివారం జహీరాబాద్ డిపోను సందర్శించారు. డిపోలో అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారాలను మరియు ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలతో సన్మానించారు. తదుపరి గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం డిపోలోని ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సెక్షన్లు అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డిపోలోని డ్రైవర్ లందరికీ ఇంధన పొదుపు ఆవశ్యకతను తెలియజేస్తూ డ్రైవర్ లందరికీ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్,







అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇంచార్జ్ తిరుమలేష్, డిపో సూపర్వైజర్ లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్న జిఎంఆర్

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 16 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలోని లక్ష్మణ్ నాయక్ తండ లో భవాని మాత సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ తండా వాసుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్న గుఱ్ఱపు



మచ్చేందర్ జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం ఛైర్మెన్ గారిని గజమాల,శాలువాతో సత్కరించిన తాండా పెద్దలు. వారితోపాటుగా సిర్గాపూర్ మండల తాజామాజీ జెట్ పి టి సి రాఘవ రెడ్డి,మార్డి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్న రెడ్డి,నాయకులు గుఱ్ఱపు శ్రీనివాస్,పోలీసు నర్సింగ్, విట్టల్,రాం,జైపాల్,తాండా వాసులు తదితరులు ఉన్నారు.

## హజ్రత్ సిద్ధ పీర్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్....





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం గుడు పల్లి, ఔరంగనగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న (హజ్రత్ సిద్ధ పీర్) జాతర ఉత్సవాల్లో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని దర్గాను దర్శించుకొని ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, దర్గా కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్గా కమిటీ సభ్యులు ఆయనకు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మక్సుద్, హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, జె జె జావిద్,ఉగ్గేల్లి రాములు, అశోక్, ఖాజా మీయ, హర్షద్ అలీ, సామేల్, నరేష్ గౌడ్, ఆఖీల్, ముర్జల్, జహంగీర్ భాయ్, గౌసోద్దీన్, మొయిజోద్దీన్, దర్గా కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ యంపిటిసి సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ హైదర్ పటేల్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్**

**నల్లగొండ,నవంబర్16( వెలుతురు):**
నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నవంబర్ 19న పరేడ్ గ్రౌండ్ నందు దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ 16:**
సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు పరుగు పందెం ,షార్ట్ పుట్ , చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూలై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు**

**26 మంది చిన్నారులకు చికిత్స పూర్తి**

**పెద్దపల్లి,వెలుతురు,నవంబర్ -16:**
జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరపున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్ నీ అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు

**భవిష్యత్తులో మరిన్ని విజ్ఞాన సందర్శనల నిర్వహణకు ప్రణాళిక**

**విజ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ -16:**
విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ- హబ్, టీ వర్క్స్ లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**హైదరాబాద్, నవంబర్ 16( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

**102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలి**

**ఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పి లు పర్యవేక్షించాలి**

**టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు**

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్ -16:**
జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు

**పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టమైన బందోబస్తు,, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకుఅనుమతించం,**

**ప్రతి సెంటర్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది, సీఐ ఇంద్రసేనారెడ్డి.**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్,16**
గ్రూప్-3 రాత పరీక్ష గోదావరిఖని పట్టణంలో4 కేంద్రాల వద్ద, బి ఎన్ ఎస్ ఎస్, 163 సెక్షన్ 144 విధించడం జరిగిందని గోదావరిఖని, వన్ టౌన్ సిఐ, ఇంద్రసేనారెడ్డి తెలిపారు17వ తేదీ ఉదయం 6 గంటల, నుండి 18వ తేదీ రాత్రి 8:00గం వరకు అమల్లో వున్నది. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్నిజిరాక్స్, సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల, లౌడ్ స్పీకర్లు, మూసివేయాలని, పరీక్ష సెంటర్స్, వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు సూచన. పరీక్షా సమయానికే 2గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మాన సికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించనినది. గ్రూప్-3 పరీక్షరాసే అభ్యర్థులకు సూచనలు, పరీక్ష వేళలు: ఉదయం 10:00 నుండి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3:00, గంటల నుండి 5:30 గంటల వరకు నిర్వహించ బడుతుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 8:00 గంల వరకు చేరుకోవాలి. ఉదయం 09:30 గంటలకు, మధ్యాహ్నము 2:30 గంటలకు పరీక్షాకేంద్రం గేట్లు మూసి వేయబడుతాయి, ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించరు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అభ్యర్థులు తమవెంట పరీక్షహాల్, టికెట్, పెన్ మాత్రమేతీసుకు రావాలి. పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్, లాప్టాప్,లు, బాగ్స్ పెట్టుకోవడానికి ఎటువంటి సదుపాయాలు ఉండవు. అభ్యర్థులు తమహాల్, టికెట్‌లో ఉన్న అన్ని సూచనలు తప్పకుండా చదువుకొని పాటించాలి. హాల్ టికెట్‌తో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కార్డు వెంబడి ఉంచుకోవాలి, పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్, ఆధార్, వేలిముద్రలు, తప్పనిసరి. ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్, వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ వేసుకొని పెట్టుకోవద్దు. విద్యార్థులకు పరిశు ద్ధమైన నీరు, హాలుకు దగ్గరలో అందుబాటులో ఉంచబడును. పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు పరీక్ష హాల్ లోనే ఉండవలెను. అభ్యర్థులు తమ రూమ్, నెంబర్, కేటాయించిన సీటు వద్దకు చేరుకొని ప్రశ్నాపత్ర కోడ్ ను పరిశీలించుకోవాలి. అందరు అభ్యర్థులను ఒకేసారి బయటికి పంపిస్తారు. అభ్యర్థులు ఎగ్జామ్ విధి నిర్వాహణలో ఉన్నవారు తప్ప ఎవరినీ పరీక్ష మెయిన్ గేట్ దాటి లోపలికి అనుమతించబడరు. అభ్యర్థులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్, తీసుకోవడం జరుగుతుంది. అభ్యర్థు లందరినీ స్క్రీన్, చేసిక్షుణ్ణంగా తనిఖీచేసిపరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుంది. పరీక్ష సెంటర్ దగ్గర చుట్టుపక్కల పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలి, పరీక్ష కేంద్రాల ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు.శారద నగర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల. చైతన్య డిగ్రీకళాశాల. మార్కండేయ కాలనీ. .ప్రభుత్వ ఉన్నత పాఠశాలజెడ్ పి హెచ్ ఎస్,బాలికలు అశోక్ నగర్. లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు సీఐ తెలిపారు.

# ఈనెల21నగోదావరిఖని లోజరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్,16:**
నవంబర్ 21న. గోదావరిఖనిలో జరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శనివారం, గోదావరిఖనిలోని ఐఎఫ్టియు, కార్యాలయంలో, వామపక్ష పార్టీల సమావేశంజరిగింది, ఈ సందర్భంగా సిపిఐ. జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీపీఎం .జిల్లా కార్యదర్శి వైయాకయ్య, సీపీఐ, ఎంఎల్, న్యూడెమోక్రసీ జిల్లాకార్యదర్శి,కే రాజన్న, సీపీఐ,ఎం ఎల్, మాస్, లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సీపీఐ,ఎం ఎల్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండేటి మల్లేశంలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, ఎజెండాను అమలు చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ, ప్రజల మధ్య భావోద్వేగాలనీ రెచ్చగొడుతుందని వారు అన్నారు. మతం వ్యక్తిగతమని, కానీ మతంపేరుతో రాజకీయాలు చేయడం సరికాదని వారు అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని అన్నారు. తెలంగాణలోని మానస పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్లప్రజలను చైతన్యం చేయడానికి మత సామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల




పరిరక్షణ కోసం, నిరంకుశ, నల్లచట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం కులోన్మాదం, రాజకీయాలకు తెలంగాణలోస్థానం లేదని చాటి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల, పార్టీల పిలుపులో భాగంగా గోదావరిఖనిలో జిల్లా వామ పక్షపార్టీల ఆధ్వర్యంలో జరిగే మతోన్మాద వ్యతిరేక ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు గౌతం గోవర్ధన్, చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఐకృష్ణ, ఈనరేష్‌తో కల రమేష్, గుమ్మడి వెంకన్న, ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, వైకుంఠం, పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోనున్న రామగుండం నగరపాలక సంస్థ.

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 16:**
ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని బకాయదారుల నుండి వసూళ్లు రాబట్టుటకు రామగుండం నగర పాలక సంస్థ కఠిన చర్యలు తీసుకొనున్నది. ఇప్పటికే పెద్ద మొత్తం లో బకాయ పడిన వారి జాబితా రూపొందించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడంతో ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం రామగుండం మండల తహశీల్దార్ ఫారమ్ 1, 2, 4 నోటీసులు జారీ చేశారు . దీంతో కొందరు స్పందించడంతో రూ 24, 69,529.00 మేర మొండి బకాయలు వసూళ్లయ్యాయి. మరి కొంత మంది మొండి బకాయదారులపై చర్యలు చేపట్టడానికి జాబితా రూపొందించారు.

**అందులో నవంబర్ 2024 నాటికి ప్రధానంగా పెద్ద మొత్తంలో బకాయపడిన వారి జాబితా :**

1. శ్రీ నగర్ కాలనీ ఇ.నెం. 6-1-1/1/2, లోటస్ ఎమ్.బి.ఎ కాలేజ్ రూ. 15,26,561.00
2. మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-115, నారా యణ, సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, గురువరెడ్డి, రూ. 24,81,668.00
3. మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-117 వీరాంజనేయ ఇండస్ట్రీస్, రూ. 18,99,498.00
4. అల్లూరు ఇ.నెం. 11-2-62, ఫణి జూనియర్ కాలేజ్, రూ. 9,26,077.00
5. అల్లూరు ఇ.నెం. 11-3-1/A ముక్క నర్సింహా మూర్తి, తండ్రి. రాజమల్లు, రూ. 26,26,729.00
6. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం.11-7-518, ఐ. శివ రెడ్డి, రూ. 12,13,854.00
7. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం. 11-7-621, కాసర్ల పాపయ్య, తండ్రి. రామస్వామి, రూ.2,71,730.00

జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు మొండి బకాయదారుల ఆస్తులను జప్తు చేసి వేలం వేయడానికి రామగుండం మండల తహసీల్దార్ కార్యాలయం అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## ఆసుపత్రి రిన్నోవేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,**



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ -16:**
రామగుండం జనరల్ ఆస్పత్రిలో చేపట్టిన రెనోవోయేషన్స్ పనులు పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్,కోయశ్రీ హర్షఅన్నారు. శనివారంజిల్లాకలెక్టర్ కోయశ్రీహర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగాతనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలువివరాలు అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలోరోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించేతీరుతదితర అంశాలపై కలెక్టర్,పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్,ఎం.ఐ.సి.యూ,నూతనంగాఆసుపత్రి ప్రాంగణంలో వేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను, నూతన నర్సింగ్ కాలేజ్ కోసం ప్రతిపాదించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ,కార్యక్రమంలో గైనకాలజిస్ట్ హెచ్.ఓ.డి డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ అప్పారావు, పాల్గొన్నారు.

## మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

**మూసీ ప్రక్షాళనకు సహకరించండి**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్16( వెలుతురు):**
మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలని సూచించారు.

## సంగారెడ్డి గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి..

**ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు**

**సంగారెడ్డి, నవంబర్ 16( వెలుతురు):**
ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి గురుకుల పాఠశాలలో స్వాతి అనే విద్యార్థిని 9వ తరగతి చదువుకుంటుంది. స్వాతి స్వస్థలం లింగంపల్లి. అయితే ఇవాళ ఉదయం గదిలో నుంచి స్వాతి ఎంతకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి విద్యార్థులు గురుకుల సిబ్బందికి తెలియజేశారు. దీంతో సిబ్బంది వచ్చి చూడగా స్వాతి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. దీంతో గురుకుల సిబ్బంది, వెంటనే పోలీసులకు, స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి కుటుంబ సభ్యులు, పోలీసులు చేరుకున్నారు. స్వాతి మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. స్వాతి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, చంపేశారని ఆరోపించారు. స్వాతి కుటుంబ సభ్యులకు పోలీసులు ఆందోళన విరమించాలని కోరగా న్యాయం జరిగేంత వరకు స్వాతి మృత దేహాన్ని కదలించేది లేదని తేల్చి చెప్పారు.ఈ ఘటనపై సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య మాట్లాడుతూ.. గురుకులంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థిని ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందని అన్నారు. ఘటన సమయంలో హాస్టల్ వార్డెన్ లేదనే విషయం విద్యార్థులు చెబుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థిని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని, స్వాతి ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. విద్యార్థిని కొంచం డిప్రెషన్ లో ఉన్నట్టు తెలుస్తోందన్నారు. విద్యార్థిని మృతి కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్నామన్నారు. స్వాతి గదిలో వెళ్లి ఊరి వేసుకుంది.. అయితే ఆ సమయంలో తోటి విద్యార్థినులు ఎక్కడ వున్నారనే దానిపై ఆరా తీస్తునరు. హాస్టల్ వార్డెన్ లేదని విద్యార్థినిలు తెలిపారు.. అయితే వార్డెన్ గురుకుల బాధ్యతలు ఎవరికి అప్పగించారు? అనే దానిపై ఆరా తీస్తున్నారు.

## కశ్మీర్‌లో కురుస్తున్న మంచు



**శ్రీనగర్,నవంబర్ 16 (ఆర్ఎన్ఎ):**
జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపోరా జిల్లాలోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపోరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. కశ్మీర్ అందాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చతికిలబడిపోతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అధినాయకత్వం మీద గుర్రుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమేనని భావిస్తున్న హస్తం నాయకులు.. కారెక్కెందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేత మాల్యాద్రి నాయుడు, ఇతర నాయకులు గులాబీ గూటికి చేరారు. వీరందరికి తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం ఇంట విషాదం

### అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి

### హుటాహుటిన ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు



**అమరావతి, నవంబర్ 16 (వెలుతురు):**
ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. చంద్రబాబు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.


## పది దాటినా చీకటి.. చీకటి

### ఢిల్లీలో తీవ్రమవుతున్న కాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబర్ 16 (వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్నది. గాలిలో తేమ పెరిగినా కొద్ది కాలుష్యం తీవ్రమవుతున్నది. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటింది. భజన్‌పురా ఏరియాలో ఉదయం 10 గంటలైనా మంచుకప్పుకుని చీకటి చీకటిగానే ఉంది. రోడ్లపై విజిబిలిటీ సరిగా లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు, అధికార యంత్రాంగం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం పెద్దగా కనిపించడం లేదు. గ్రేప్ నియమాలు కూడా పొల్యూషన్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. ఉదయం 10 గంటల సమయంలో భజన్‌పురాలో పొగమంచు కమ్ముకుని ఉన్న దృశ్యాలు కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

# వంశీరామ్ కు వరస తలనొప్పులు

**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
లిటిగేషన్ భూముల్లో లే అవుట్లు వేయాలంటే అది ఒక్క వంశీరాం బిల్డర్స్‌కే చెల్లు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లు ఆడిందే ఆటగా సాగించాడు వంశీరాం సుబ్బారెడ్డి. కేటీఆర్ బినామీ గా ముద్ర పడిన ఈయన, గత పదేళ్లలో ఎన్నో లిటిగేషన్ భూములకు లైన్ క్లియర్ అయింది. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టాడు. కానీ, ప్రభుత్వం మారడంతో సీన్ రివర్స్ అయింది. తెలంగాణ వచ్చే నాటికి బంజారాహిల్స్ 403 సర్వే నెంబర్‌లో వందల ఎకరాలు ఖాళీగా ఉంది. అందులో సుప్రీం తీర్పులతో కొంతమంది వశమైంది. కానీ, ఓ 5 ఎకరాల భూమి నిరంతరం సమస్యల సుడిగుండంలో తిరుగుతూ ఉంది. ఆ భూమిలో బీఆర్ఎస్ సర్కార్ వచ్చాక వంశీరాం బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టింది. దీనివెనుక ఎంతో బరితెగింపు నిర్ణయా లు ఉన్నాయి. 1954 ? 1955లో 403 సర్వే నెంబర్ ప్రకటించారు. బై నెంబర్స్ వేస్తూ పట్టా భూమి అని పహానీల్లో పేర్లు పొందుపర్చారు. ఇందులో 5 ఎకరాల వివాదాస్పద భూమిలోకి వంశీరాం బిల్డర్స్ ఎంటరైంది. కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండగానే 2 ఎకరాల భూమి కోసం వంశీరాం బిల్డర్స్ రూ.47 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అమ్మకందారుడికి గతంలో ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసింది 6,700 మీటర్లే. కానీ, మరో వెయ్యి మీటర్లు ఎక్కువ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సర్వే చేయకుండానే భూమి ఎంత ఉంది. ఎంత రిజిస్ట్రేషన్ అయిందో తెలియకుండానే అన్నీ జరిగిపోయాయి. పనులు ప్రారంభమయ్యాయి. హైకోర్టులో, లోయర్ కోర్టులో కేసులు ఉండటంతో లోన్స్ ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రాలేదు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండే పెద్దల బంధువులు పెట్టుబడులు పెట్టారు. రూ.100 కోట్లకు పైగా బ్లాక్ మనీ పెట్టుబ డుల రూపంలో ఇక్కడి నిర్మాణాల కోసం చేరిందని సమాచారం. 2017లో అనుమతులు వచ్చినా, డబ్బుల కొరతతో ప్లాన్ రివైజ్ పేరుతో 2021 వరకు అప్‌గ్రేషన్ చేసుకున్నారు. ఇప్పుడు 40 ఏళ్లుగా ఉన్న ఈ లిటిగేషన్ భూమిలో కొంటే అంతే అని గ్రహించి ఇప్పుడెవరూ ముందుకు రావడం లేదు.బంజారాహిల్స్ వివాదాస్పద భూమిలో అక్రమంగా అనుమతులు పొంది, కోట్ల రూపాయలు వెనకేసుకున్న వంశీరాం బిల్డర్స్ ఖాజాగూడలో రూ.3వేల కోట్ల విలువైన 27 ఎకరాల పోరంబోకు భూమిపైనా కన్నేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిపై ఫైట్ చేసి ఉంటే వేల కోట్ల ఆదాయం వచ్చేది. ఓ జూనియర్ న్యాయవాది అయిన ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌తో ఎలాంటి వివాదం లేదని చెప్పించింది. దీంతో హైకోర్టు కలెక్టర్‌కే తుది నిర్ణయం అప్పగించగా, ఇదే అదనుగా ఆ పోరంబోకు స్థలం పట్టాగా మారిపోయింది. దీనికోసం 60 కోట్ల రూపాయలు అప్పటి కలెక్టర్ తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. సర్వే నెంబర్ 27లో మొత్తం 64 ఎకరాల 26 గుంటల భూమి ఉంది. ఇదంతా పోరంబోకు స్థలం. సేత్వార్, ఖాస్రా పహణీలో రికార్డ్ అయి ఉంది. పాత సర్వే నెంబర్స్ 117/3/1 పేరుతో సేస్సాల్‌లో 1955 ? 58 వరకు ప్రభుత్వ భూమిని




డివైడ్ చేశారు. ఆ తర్వాత దూడల సాయన్న పేరు తెరపైకి వచ్చింది. పొజిషన్ కాలంలో ఇది రికార్డు అయింది. 2023 వరకు రికార్డుల్లో ఉన్న పోరంబోకు భూమిని, సడెన్‌గా పట్టాదారుడికి పట్టం కట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు అప్పటి కలెక్టర్, సీసీఎల్ఏ అధికారులు. అత్యంత విలువైన, వివాదా స్పద భూమిని వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డికి అంటగట్టడంలో అనేక మలుపులు ఉన్నాయి. పట్టా భూమిగా ఉత్తర్వులు ఇస్తే 1960 నుంచి 1995 వరకు అనుభవదారుని కాలంలో ఉన్న 20 మంది రైతులకు రక్షిత కౌలుదారు చట్టం? 1950వర్తిస్తుంది.ఒరిజినల్ సూట్ (నెం.17 ఆఫ్ 1999)లో పల్లవి స్కూల్ కొమురయ్య కుటుంబానికి వ్యతిరేకంగా పావులు కదిపారు. 2006లో రైతులకే డిక్రీ ఇస్తూ రంగారెడ్డి సివిల్ కోర్టు తీర్పునిచ్చింది. పల్లవి స్కూల్ లే అవుట్ చేసిన తర్వాత బేవర్లీ హిల్స్ ఓనర్స్ సొసైటీ వాళ్లు ఓఎస్ (నెం.587/1999) దాఖలు చేశారు. కానీ, 2007లో కోర్టు కొట్టివేసింది. మళ్లీ కౌలు రైతులు 2001లో మరో సూట్ (ఓఎస్ నెం.114/2001) దాఖలు చేశారు. దీనిపై 2013న ఫైనల్ అర్డర్ వచ్చింది. కౌలుదారులకే ఈ భూమి వస్తుందని తెలిపారు. బేవర్లీ వాళ్లు అప్పీల్‌కి వెళ్తే అక్కడ ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ భూమిపై ఇరు పార్టీలు కాంప్రమైజ్ అయ్యాయి.నార్సింగి ఏరియాలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి 5 ఎకరాలకు ఎసరు పెట్టారు. అనుకున్నది అనుకున్నట్లు సక్సెస్ అయ్యారు. అన్ని అనుమతులు వచ్చాయి. 38 అంతస్తుల కమర్షియల్, మల్టిప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం మొదలైంది. సర్వే నెంబర్205లో జరిగిన అక్రమాలపై ఆరా తీస్తే, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, క్రెడాయికి చెందిన కాశంరాజేశ్వర్,వంశీరాం సుబ్బా రెడ్డి ఘనకార్యం బయటపడింది. గత ప్రభుత్వాలను మేనేజ్ చేసి స్పెషల్‌జీవోలు ఇప్పించుకున్నా,చిన్న చిన్నతప్పిదాలతో టైటిల్ వివాదా లు కొనసాగుతున్నాయి. 2019లో డెవలప్మెంట్‌కి కాశం రాజేశ్వర్ అనే బిల్డర్ భూమిని తీసుకుని బీఆర్ఎస్ సహాయ సహకారాలతో క్లియర్ చేసుకున్నాడు. 2020లో ధరణిలో మళ్లీ అమోయ్ కుమార్ గత చరిత్ర తవ్వి కొర్రీలు పెట్టాడు. ఆయనకు పర్సంటేజీలు వెళ్లడంతో ధరణిలో క్లియర్ చేశారు. ఇదంతా వంశీరాం సుబ్బారెడ్డి ఎంట్రీతో క్లియర్ అయిందని వినికిడి. అమోయ్ కుమార్ ధరణిలో ఎంట్రీలతోనే ప్రస్తుతం ఉన్న బౌండరీలు ఫిక్స్ చేసుకుని పొజిషన్‌లో ఉన్నవారిపై కేసులు పెట్టించి ఖాళీ చేయించారు. దీంతో ప్రభుత్వానికి 2013లోనే 50 లక్షల రూపాయల ఆదాయం రాకుండా పోయింది. నాలా కన్వర్షన్ చేసుకోకుండానే కేవలం వ్యవసాయ భూమి విలువతోనే డీజీపీఏ కమ్ జీపీఏ చేసుకున్నారు. దీంతో రూ.15 లక్షల్లో మొత్తం భూమి వంశీరాం వినీల్ వెంచర్స్ ఎల్ఎల్‌పీకి బదలాయించారు. ఇదే భూమి నాలా కన్వర్షన్ చేస్తే ప్రభుత్వానికి అక్షరాలా రూ.45 కోట్లకు స్టాంప్స్ అండ్ డ్యూటీ చెల్లించాల్సి ఉండేది.హయాంలో అన్నీ అనుకున్నట్టు జరగగా, ఇప్పుడు వంశీరాం సుబ్బారెడ్డి ఏది అనుకున్నా రివర్స్ కొడుతోంది. దీంతో బిచాణా ఎత్తేస్తున్నాడా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఖాజాగూడ 27/2లో 25 ఎకరాల ప్రభుత్వ భూమి విషయంలో లాలూచీ పడి చేయించుకున్న వ్యవహారాల్లో చిక్కులు మొదలయ్యాయి. ఇంకా ఇతర ప్రాజెక్టుల్లోనూ ఇదే తంటా. ఖాజాగూడలో అయితే, 5 లక్షల స్క్వేర్ ఫీట్లు అమ్ముడుపోక ఇబ్బంది పడుతున్నాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిచాణా ఎత్తేసే పరిస్థితికి వచ్చేసినట్టు తెలుస్తోంది. పైగా వంశీరాం బిల్డర్స్‌పై మార్కెట్‌లో విలువ తగ్గిపోయింది. దీంతో భూములు, సొంత ఆస్తులను అమ్మకానికి పెట్టినట్టు సమాచారం. గత ప్రభుత్వంలో మ్యానేజ్ చేసి అనుమతులు తీసుకుంటే, ఇప్పుడు ప్రభుత్వం మారడంతో తంటాలు పడాల్సి వస్తోంది. లిటిగేషన్ ల్యాండ్స్ కావడంతో వంశీరాం భూములు తీసుకునేందుకు జనం వెనుకాడుతున్నారు. దీంతో దీన్ని కొనసాగించాలా లేదా అయోమయంలో వంశీరాం సుబ్బారెడ్డి ఉన్నాడు. థర్డ్ పార్టీ దొరికితే సెటిల్మెంట్‌కు ఇచ్చే యోచనలో ఉన్నాడని తెలుస్తోంది. ఉన్న అప్పులు తీర్చుకుని ఇందులో నుంచి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా బయటపడే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. గతంలో ఈడీ, ఐటీని మ్యానేజ్ చేసిన వంశీరాం, ఈసారి ఏం చేయాలన్నా కుదరడం లేదు. ఆ తంటాలు పడలేక, కోర్టు చుట్టూ తిరగలేక బిచాణా ఎత్తేసే ప్లాన్ చేసుకున్నట్టు రియల్ ఎస్టేట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది

# బజారుభాషపై తిరగబడాల్సిందే !

**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
రాజకీయ నాయకులు ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషి తం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుం డా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తునన్నారు. హద్దూపద్దూ లేకుం డా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణు సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే.. అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్చనీచాలు మరచి మహిళలను దారు ణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టిదొంగలను పట్టుకునే పనిలోపడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికా దు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపే స్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసిపి సోషల్ మీడియా సైకోల తీగలాగు తున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై




పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్‌రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

### సోషల్ మీడియాలో పోస్టులు...

# సంచలనాలు

### తాడేపల్లి ప్యాలెస్ నుంచే గైడెన్స్


**విజయవాడ, నవంబర్ 16 (వెలుతురు):**
వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసు వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్ వివరిస్తూ...రాక్షస జాతి చెందిన వారే ఇటువంటి భాషను వాడతారన్నారు. చంద్రబాబు,పవన్, వారి కుటుంబ సభ్యులపై అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారన్నారు.తాడేపల్లి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి.. అసభ్యకర పోస్టులు పెట్టినట్లు కర్నూలు రేంజ్ డీఐటీ కోయా ప్రవీణ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, ఇతర నేతలపై అసభ్యకర పోస్టుల కేసులో నిందితును అరెస్టు చేసేందుకు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపడతున్నాయని డీఐటజీ కోయా ప్రవీణ్ తెలిపారు. చంద్రబాబు, పవన్, అనితపై అనుచిత పోస్టుల కేసులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితులు సుబ్బారెడ్డి, ఉదయ్‌లను అరెస్టు చేశామన్నారు. వీరిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్, కడప ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు తెలిపారు.రాక్షస జాతికి చెందిన వ్యక్తుల తరహాలో చాలా అసహ్యమైన భాషలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కుటుంబ సభ్యుల గురించి వర్రా రవీందర్ రెడ్డి పోస్టులు పెట్టారని పోలీసులు తెలిపారు.

వర్రా రవీందర్ రెడ్డిని సోషల్ మీడియా అకౌంట్ నుంచి మూడు విధాలుగా పోస్టులు పెడుతున్నారు. వర్రా సొంతంగా కొన్ని పోస్టులు పెడితే..తాడేపల్లి కార్యాలయం నుంచి కొన్ని పోస్టులు, ఎంపీ అవినాష్ రెడ్డి పీవీ పంపిన కొన్ని పోస్టులు పెట్టారన్నారు. షర్మిల, వైఎస్ సునీతారెడ్డిపై పెట్టిన పోస్టులు అవినాష్ రెడ్డి పీఏ పంపినట్లు గుర్తించామన్నారు. అవినాష్ రెడ్డి పీఏ వాట్సాప్ నెంబర్ నుంచి వర్రా రవీందర్ రెడ్డికి ఈ పోస్టులు వచ్చాయన్నారు. అవినాష్ రెడ్డి చెబుతుంటే ఆయన పీఏ ఈ వివరాలు రాసుకుని...వర్రాకు పంపేవారని తెలిసిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. అలాగే వైఎస్ సునీతారెడ్డి హైదరాబాద్ లో ఫిర్యాదు చేశారని, ఆమె ఏపీలో ఫిర్యాదు చేస్తే ఈ విషయంపై మరింత దర్యాప్తు చేస్తామన్నారు."సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై నిందితులు వాడిన భాష చాలా అసభ్యకరంగా ఉంది. అరబ్ దేశాల్లో అయితే వీరికి తీవ్ర శిక్షలు ఉంటాయి. వర్రా రవీందర్ రెడ్డి గతంలో భారతి సిమెంట్స్‌లో పనిచేశాడు. ఈ కేసులో అరెస్టైన మరో ఇద్దరు కూడా వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులను వైసీపీ అనుకూలంగా వాడుకుని ప్రత్యర్థులపై పోస్టులు పెట్టారని నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. వీరిలో కొందరు జడ్జిలకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు. ఇలాంటి వారిని 45 మందిని గుర్తించారం. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు పెట్టాం. నిందితులు రాక్షస జాతికి చెందిన వాళ్లలా పోస్టులు పెట్టారు. కుటుంబ సభ్యులు, పిల్లల గురించి అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారు"- డీఐజీ కోయా ప్రవీణ్నిందితులకు 40 యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నట్లు గుర్తించామని డీఐజీ ప్రవీణ్ తెలిపారు. నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి అనుచితంగా వీడియోలు, పోస్టులు పెట్టేవారన్నారు. వీరికి తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం నుంచి మార్గనిర్దేశం చేసేవారన్నారు. తాడేపల్లిలోని పీవీఆర్ ఐకాన్ బిల్డింగ్ నుంచి వచ్చిన పోస్టులు వీరు సోషల్ మీడియాలో పెట్టేవారు. సభ్య సమాజం తలదించుకునేలా, చాలా అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారన్నారు. మహిళలపై ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని రాక్షసజాతికి చెందినవారిగా భావిస్తున్నామని డీఐజీ ప్రవీణ్ అన్నారు. పూర్వం రాక్షసులు మహర్షుల యాగాలను భగ్నం చేసేందుకు రక్తం వేసేవారని, అలాంటి రాక్షస జాతికి చెందిన వారు ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు.

# యానిమల్‌ను బీట్ చేయనున్న పుష్ప-2

మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.










# ధనుష్‌పై నయక విమర్శలు

లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.

# ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..? కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.



# నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి... శ్రీలీల

పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలియేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.




# సాహిబా ప్రేమలో మునిగితేలుతున్న విజయ్



అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరీయే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.


# మలయాళ దర్శకుడికి ఓకే చెప్పిన నాని

ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజిత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



## తేజ సజ్జ మెచ్యూరిటీని మెచ్చుకోవచ్చు

అత్తారింటికి దారేది సినిమాలో ఎంఎస్ నారాయణ చెప్పినట్టు ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే విజేత. దీన్ని సరిగ్గా పాటించాడు తేజ సజ్జ. ఇటీవలే అబూ దాబిలో జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో రానా దగ్గుబాటితో పాటు యాంకర్ గా వ్యవహరించిన తేజ కొన్ని ఫ్లాప్ సినిమాల మీద వేసిన సెటైర్లు ఆయా హీరోల అభిమానుల ఆగ్రహానికి గురైన సంగతి తెలిసిందే. ముఖ్యంగా మహేష్ బాబు, రవితేజ, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వ్యవహారం పట్ల గుర్రుగా ఉన్నారు. నిన్న రానాని అడిగితే ఇకపై ఇది జోకని సబ్ టైటిల్స్ వేయాల్సిన పరిస్థితి వస్తోందని, హాస్యాన్ని అర్థం చేసుకోలేకపోయారని వ్యంగ్యంగా పంచులు వేశాడు. సరే రానా అంటే సీనియర్ మోస్ట్ కాబట్టి ఎలా అన్నా ఇబ్బందేం లేదు కానీ తేజ సజ్జ మాత్రం ఈ విషయంలో మెచ్యూర్ గా ఆలోచించాడు. ఒక ఈవెంట్ లో దీనికి సంబంధించిన ప్రశ్న ఎదురైనప్పుడు బదులు చెబుతూ చిన్నప్పటి నుంచి ఎవరితో అయితే నటిస్తూ పెరిగానో వాళ్ళ మీద ఎలా కామెడీ చేస్తానని వివరణ ఇచ్చాడు. ఐఫా లాంటి ఇంటర్నేషనల్ వేడుకలో స్క్రిప్ట్ పలు దశలను దాటుకుని సిద్ధమవుతుందని, దాన్నే స్టేజి మీద చేస్తాం తప్పించి ఎలాంటి దురుద్దేశం లేదని అన్నాడు. నిజానికి రానా తన మీద వేసిన జోకులను పూర్తి వీడియో చూడకుండా వేరొకరికి ఆపాదించారని చెప్పుకొచ్చాడు.



ఇది ఫ్యాన్స్ ని ఎంతమేర సంతృప్తి పరుస్తుందనేది పక్కనపెడితే ఏదో ఒకటి చెప్పి తప్పించుకోకుండా ఇలా స్పష్టంగా సమాధానం చెప్పడం మంచిదే. హనుమాన్ లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక తేజ తొందరపడి సినిమాలు చేయడం లేదు. ఆలస్యమైనా సరే క్వాలిటీకే ప్రాధాన్యం ఇస్తున్నాడు. అందుకే మిరాయ్ కోసం ఎక్కువ సమయం ఖర్చు పెడుతున్నాడు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ 18 విడుదల కాబోతున్న ఈ ప్యాన్ ఇండియా మూవీలో మంచు మనోజ్ విలన్ గా నటిస్తున్నాడు. ఈగల్ ఫేమ్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ చాలా పెద్ద బడ్జెట్ తో తెరకెక్కిస్తోంది.

# అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

**అనేక కొర్రీలతో బోనస్‌కు దుమ్మా**

**జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్**



**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కొర్రీల పేరుతో దుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోదు శేను వెడ్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

# లగచర్ల ఘనటలో మరో ఎనిమిది మంది అరెస్టు



**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
లగచర్ల దాడి ఘటనలో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని కొడంగల్ పోలిస్టేషన్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరికొందరి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్–కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు



**హైదరాబాద్, నవంబర్ 16 (వెలుతురు):**
శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నఖిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# ట్రంప్ ముందు పెను సవాళ్లు!

**అమెరికా నవంబర్ 16 (వెలుతురు):**
అమెరికా అధ్యక్ష, పార్లమెంటు ఉభయ సభల మధ్యంతర ఎన్నికలు నవంబరు ఐదున జరిగాయి. అధ్యక్షుడిని ఎన్నుకొనే ఎలక్టొరల్ కాలేజీలో డోనాల్డ్ ట్రంప్ 312, కమలా హారిస్ 226 స్థానాలు తెచ్చుకున్నారు. ప్రజా ప్రతినిధుల సభ సభ్యుల సంఖ్య 435 కాగా మెజారిటీ 218. రిపబ్లికన్లు 217, డెమోక్రాట్లు 209 స్థానాల్లో ముందంజలో వున్నారు లేదా గెలిచారు. ఎన్నికలకు ముందు రిపబ్లికన్లు 222, డెమోక్రాట్లు 213 స్థానాలు కలిగి ఉన్నారు. ఎగువ సభ సెనేట్‌లో మెజారిటీకి 51 స్థానాలు అవసరం కాగా రిపబ్లికన్లకు 53, డెమోక్రాట్లకు 45, ఇతరులు రెండు సీట్లు గెలుచుకున్నారు. గతంలో డెమోక్రాట్లకు మద్దతు ఇచ్చిన ఇద్దరు స్వతంత్ర సెనెటర్లు ఈ సారి ఎన్నికల్లో పాల్గొనలేదు. ఆ స్థానాలను రిపబ్లికన్లు గెలుచుకున్నారు. ఇక రాష్ట్రాల వారీగా డెమోక్రాట్లు 23, రిపబ్లికన్లు 27 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చిన కొన్ని అంశాలను చూద్దాం. ఎన్నికల పండితులు చెప్పిన జోశ్యాలు నిజం కాలేదు. కృత్రిమ మేధను ఉపయోగించి కొందరు రూపొందించిన అంచనాలు కూడా తప్పాయి. ఈ పండితులంతా గతంతో పోల్చితే మా అంచనాలు దగ్గరగా ఉన్నాయనే కొత్త వాదనను ముందుకు తీసుకువచ్చారు.

సర్వేల అంచనాలకు భిన్నంగా ట్రంప్ గెలవటం గురించి మధనం జరుగుతున్నది. అతగాడు గెలిచినప్పటికీ ఓటింగ్ సరళిని చూసినపుడు కార్మికుల హక్కులు, అబార్షన్లకు వ్యతిరేకంగా, ఇతర పురోగామి విధానాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుగా పరిగణించాల్సిన అవసరం లేదన్నది ఒక అభిప్రాయం. గత ఎన్నికల్లో జో బైడెన్‌కు 8.128 కోట్ల ఓట్లు (51.3 శాతం) రాగా ట్రంప్‌కు 7.422 కోట్లు (46.8 శాతం) వచ్చాయి. ఈ సారి 95 శాతం లెక్కింపు పూర్తయ్యే సమయానికి ట్రంప్‌కు 7.51 కోట్లు (50.3 శాతం), కమలకు 7.18 కోట్ల ఓట్లు (48.1 శాతం) వచ్చాయి. గతంలో వచ్చిన వాటిలో కోటి ఓట్లను డెమోక్రటిక్ పార్టీ కోల్పోయింది. కార్మికులకు ప్రాధాన్యత, జాతి, లింగ వివక్షకు వ్యతిరేకమైన విధానాలకు ఓటర్లు స్పష్టమైన ధోరణి, మద్దతు కనబరిచారని వివిధ రాష్ట్రాల ఓటింగ్ తీరుతెన్నులను విశ్లేషించిన ఎకనమిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విశ్లేషణ పేర్కొన్నది. రాష్ట్రాలు, స్థానిక సంస్థలు విధానాలను రూపొందించే క్రమంలో ఈ ధోరణి ముఖ్య పాత్ర వహిస్తుందని చెప్పింది. ఐదు రాష్ట్రాలు వేతన సంబంధిత సమస్యల మీద ఓట్లు వేశాయి. 2009 నుంచి జాతీయ స్థాయిలో కనీస వేతనాలు పెంచకపోయినా 30 రాష్ట్రాలు, 63 స్థానిక సంస్థలు



తమ ప్రాంతాల్లో కనీస వేతనాలను పెంచాయి. తాజా ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాలలో కనీస వేతనం గంటకు 15 డాలర్లు ఉండాలన్న వైఖరికి మద్దతు తెలిపారు. మహిళల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ ఏడు రాష్ట్రాలు తమ రాజ్యాంగాల్లో అబార్షన్ హక్కును పొందుపరిచాయి. ప్రభుత్వ రంగంలోనే విద్య కొనసాగాలని, తలిదండ్రులకు ఓచర్ల రూపంలో డబ్బులిచ్చి బాధ్యతను వదిలించుకోవాలని చూస్తున్న ధోరణులను మూడు రాష్ట్రాలలో తిరస్కరించారు. కార్మిక సంఘాల ఏర్పాటులో కంపెనీల జోక్యం ఉండకూడదని కోరేవారు విజయాలు సాధించటం కార్మికుల వైఖరిని వెల్లడించింది.

కొన్ని వైరుధ్యాలు కూడా ఈ ఎన్నికల్లో వెల్లడయ్యాయి. అబార్షన్ హక్కు లేదని సుప్రీం కోర్టు చెప్పినదానిని ట్రంప్ తలకెత్తుకున్నప్పటికీ మహిళలు ఓటు వేయటం, గంటకు కనీస వేతనంగా ఉన్న 7.5 డాలర్లను స్వల్పంగా అయినా పెంచుతారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు ట్రంప్ నిరాకరించినా కార్మికులు కొంత మంది మద్దతు ఇవ్వటం వంటి అంశాలు ఉన్నాయి. గతంలో పురోగామి విధానాలకు ఓటు వేసిన చోట కూడా ఈ సారి డెమోక్రాట్లను కాదని ట్రంప్‌కు వేశారని తేలింది. ఎలక్టొరల్ కాలేజీ వ్యవస్థ కారణంగా స్వింగ్ స్టేట్స్‌ను తమ వైపు తిప్పుకొనేందుకే డెమోక్రాట్లు కేంద్రీకరించటం, రిపబ్లికన్లు మెజారిటీగా ఉన్న రాష్ట్రాలను పెద్దగా పట్టించుకోలేదని తేలింది. అదే సమయంలో ట్రంప్ తనకు వ్యతిరేకంగా డెమోక్రాట్లు బలంగా ఉన్న రాష్ట్రాలను 2022లో, తాజాగా కూడా వదల్లేదు. దాంతో ప్రజాప్రతినిధుల సభలో కొన్ని స్థానాలను అక్కడ గెలిచినట్లు ఫలితాలు వెల్లడించాయి. ఈ రాష్ట్రాలలో గెలిచిన స్థానాలతో దిగువ సభలో మెజారిటీ సాధిస్తే అది డెమోక్రాట్ల లోపంగానే చెప్పాల్సి ఉంటుంది. ఈసారి కార్పొరేట్లు భారీ ఎత్తున ట్రంప్‌కు మద్దతుగా డబ్బు సంచులను దింపాయి. రాష్ట్రాల కార్మిక చట్టాల నుంచి తమ డ్రైవర్లను మినహాయించాలంటూ ఉబర్, లిఫ్ట్ కంపెనీలు కాలిఫోర్నియాలో కోట్లాది డాలర్లను ఖర్చు చేశాయి. డబ్బు, సోషల్ మీడియా, టీవీలు, పత్రికలు పెద్ద ఎత్తున చేసిన ప్రచారానికి కూడా డెమోక్రటిక్ పార్టీ మద్దతుదార్లుగా ఉన్న ఓటర్లు ప్రభావితమై కొందరైనా ట్రంప్‌కు ఓట్లు వేశారు. మరొక అభిప్రాయం ప్రకారం తమను విస్మరించిన డెమోక్రాట్లకు గుణపాఠం చెప్పేందుకు కసితో ట్రంప్‌కు మద్దతు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ వ్యతిరేకతను గుర్తించటంలో ఆ పార్టీ నాయకత్వం విఫలమైంది. రిపబ్లికన్ పార్టీ నాయకత్వం పచ్చి మితవాదంతో, కార్మిక వ్యతిరేక వైఖరితో ఉంటుంది. ఎలాగైనా గెలవాలని అనుకున్న ట్రంప్ తన ఎత్తుగడలను మార్చాడు. ఒకవైపు అబార్షన్ల హక్కును సుప్రీం కోర్టు తిరస్కరించటాన్ని సమర్ధిస్తూనే మరో వైపు తాను అధికారానికి వస్తే ఫెడరల్ ప్రభుత్వం తరఫున అబార్షన్లపై నిషేధం విధించనని ప్రకటించి కొందరు మహిళలను ఆకట్టుకున్నాడు. అయితే అధికారానికి వచ్చిన తరువాత అతగాడి నిజ స్వరూపం వెల్లడి అవుతుంది.

మరోసారి పోటీ చేసే అవకాశం లేదు గనుక నిర్దాక్షిణ్యంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఎంతగా అణచివేస్తే అంతగా కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. డెమోక్రాట్లు కాడి పడవేసినంత మాత్రాన కార్మికవర్గం నీరుగారిపోతుందని అనుకుంటే పొరపాటు. అవసరమైతే కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంటారు, కార్మికుల తరఫున రాజీ లేకుండా పోరాడే శక్తులను ముందుకు తెస్తారు. అంతర్గత విధానాలు, విదేశీ విధానాలను జనవరిలో పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాతే ట్రంప్ ప్రకటిస్తాడు. అప్పటి వరకు వివిధ దృశ్యాలను ఊహించుకుంటూ సాగించే విశ్లేషణలే వెలువడతాయి.

# పోసానికి చుట్టుముడుతున్న కేసులు



**రాజమండ్రి, నవంబర్ 16 (వెలుతురు):**
పోసాని కృష్ణమురళి.. సినిమాల్లో మల్టీ రోల్స్ పోషించి సక్సెస్ అయ్యారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్, హీరో, రైటర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలా విభిన్న రూల్స్‌లో తనని తాను నిరూపించుకున్నారు. ఇండస్ట్రీలో కెరీర్ కంఫర్టబుల్‌గా ఉన్న టైంలోనే ఆ కాంట్రొవర్సీ నటుడుకి రాజకీయాలపై ప్రేమ పుట్టుకొచ్చింది . 2009 ఎన్నికల ముందు ప్రజారాజ్యంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో మొట్టమొదట సారి ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. చిలకలూరిపేట పీఆర్పీ అభ్యర్థిగా పోటీ చేసి తనకు ఎలాంటి పొలిటికల్ ఇమేజ్ లేకపోయినా? చిరంజీవి పుణ్యాణ 14 వేల ఓట్లు మాత్రం దక్కించుకుని మూడోస్థానంతో సరిపెట్టుకున్నారువైసీపీ స్థాపన తరువాత పోసాని కృష్ణ .. జగన్ పంచకు చేరారు. జగన్ పాదయాత్రలోనూ పాల్గొన్నారు. అయితే జగన్ మాత్రం 2014 నుంచి 2024 వరకు ఏ ఎన్నికల్లోనూ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. అయినా 2019 ఎన్నికల సమయంలో జగన్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇండస్ట్రీలో మెంటల్ కృష్ణగా పేరున్న పోసాని నోటి దూకుడు నచ్చి తాను అధికారంలోకి వచ్చాక జగన్ ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హోదా కట్టబెట్టారు. ఇక అప్పటి నుంచి పోసాని నోటికి అడ్డు అదుపులేకుండా పోయిందన్న విమర్శలున్నాయివైసీపీ బూతు నేతల కంటే ఎక్కువగా చంద్రబాబు, పవన్‌లను టార్గెట్ చేశారు .. తాను కమ్మ సామాజికవర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూనే.. కులాన్ని కించపరిచేలా మాట్లాడం, చంద్రబాబు కులాని వాడుకుంటున్నారని విమర్శించడం ఆయనకే చెల్లింది. ఆ క్రమంలో విపరీతంగా బూతు ప్రయోగాలు కూడా చేసి తీవ్ర వివాదాల్లో చిక్కుకున్నారు.ఇక మెగా ఫ్యామిలీపై ఆయన విమర్శలకు హద్దుపొద్దూ లేదంటారు. ఏపీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ సభలకు వచ్చే జనం ఎవరూ ఓట్లు వేయరని.. పవన్ కల్యాణ్ ఓ మెంటల్ కేసని ప్రెస్ మీట్లు పెట్టి మరీ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అసలు మెగా ఫ్యామిలీ పైసల కోసమే పార్టీలు పెట్టిందని తీవ్ర ఆరోపణలు గుప్పించారు.పవన్‌పై పోసాని చేసిన విమర్శలతో అప్పట్లో జనసైనికులు, వీర మహిళలు పలు కేసులు పెట్టారు. అయితే వైసీపీ అధికారంలో ఉండటంతో పోలీసులను వాటిని పట్టించుకోలేదు. అయితే వీర మహిళల పోరాటంతో రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2022లో ఆయన పైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన వీర మహిళ ఇందిర గతంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దాన్ని పోలీసులు పట్టించుకోకపోవడంతో ఆమె కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసినప్పటికీ పోలీసులు పోసానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అప్పట్లో ఆ వ్యవహారం పెద్ద సంచలనంగా మారింది.కూటమి ప్రభుత్వం వచ్చాక అప్పటి దాకా నోటికి పనిచెప్పిన పలువురు వైసీపీ సీనియర్లు సైలెంట్ అయ్యారు. మెంటల్ కృష్ణ మాత్రం నోటి దూకుడు కంటిన్యూ చేస్తూనే ఉన్నారు. లడ్డూ వివాదం, డిక్లరేషన్ రగడ, జగన్ తిరుమల పర్యటన రద్దు తదితర అంశాలపై పోసాని కృష్ణమురళి అప్పట్లోతీవ్రంగా స్పందించారు. సీఎం చంద్రబాబు టార్గెట్ గా తీవ్ర వ్యాఖ్యలు చేశారు . అంతా కలిసి జగన్ ను ఎందుకు ఇంతలా హింసిస్తున్నారని పోసాని ప్రశ్నించారు. జగన్ తిరుమలకు వెళ్లకుండా అడ్డుకోవడం దారుణం అని బోల్డు ఆవేదన వ్యక్తం చేశారుపనిలోపనిగా జగన్ కు ప్రాణగండం ఉందని పోసాని సంచలన ఆరోపణలు చేశారు. దయచేసి జగన్ ను మాత్రం మర్డర్ చేయించమాకు, మీకు పెద్ద హిస్టరీ ఉంది నాకు తెలుసు.. అంటూ చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారాయన. ఎప్పుడు పోతామో ఎవరికి తెలుసు, అయినా భయపడేది లేదని హీరోయిజం ప్రదర్శించారు.రాష్ట్రంలో పొలిటికల్ సీన్ మారినా పోసాని మాత్రం దూకుడు తగ్గించడం లేదు. అదే ఆయన మెడకు చుట్టుకునేలా కనిపిస్తుందంటున్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ, జనసేన అధినేతల్ని ఇష్టమె?చ్చినట్లు తిట్టిన వారిపై పాత కేసులను పోలీసులు తిరగదోడుతున్నారు. వరుసగా అరెస్టులు కూడా జరుగుతున్నాయి. ఆధారాలతో కేసులు పెడితే చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారుల ప్రకటిస్తున్నారు. ఇటు పోసానిపై నోరు పారేసుకున్నందుకు ఇప్పటికే పెండింగ్ కేసులు ఉన్నాయి.ప్రాధాన్యతా క్రమంలో పోసాని పాతకేసు ఫైళ్లు ఎప్పుడైనా దుమ్ము దులపవచ్చంటున్నారు.

ఇక ఓటమి తర్వాత కూడా ఆయన నోటికి పనిచెప్తుండటంతో కొత్త కేసులు నమోదైతే ఆయన పరిస్థితి ఏంటన్న చర్చ నడుస్తుంది. ఇప్పటికే మెగా ఫ్యామిలీపై అనుచిత వ్యాఖ్యలు చేసి ఇండస్ట్రీలో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకున్న పోసాని మున్ముందు సిల్వర్‌స్క్రీన్‌పై కనిపిస్తారా? లేదా ? అన్నది డౌటే. ఇక పదిహేనేళ్ల రాజకీయ జీవి తంతో ఏమన్న సాధించారా అంటే పదేళ్లు ఆయన నోటిని వాడుకున్న జగన్ కనీసం టికెట్ కూడా ఇవ్వలేదు. ఇక ఇప్పుడు కేసుల చట్రంలో ఇరుక్కుంటే మెంటల్ కృష్ణకి అండగా నిలిచేదెవరు?.. అదే ఇప్పుడు రెండు ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్ గా మారింది

# సోషల్ మీడియా కేసులతో వైసీపీ కార్యకర్తల ఇబ్బందులు




**విజయవాడ, నవంబర్ 16 (వెలుతురు):**
ఏపీలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు తీవ్ ఒత్తిడికి గురవుతున్నాయి.సోషల్ మీడియాలో వారు పెట్టిన పోస్టుల్లో మార్ఫింగ్‌లు, బూతులు ఉంటే ఎవర్నీ వదిలి పెట్టడం లేదు. కుటుంబాలను దూషిస్తూ ఐదేళ్ల పాటు వారు సేఫ్ గా ఉన్నారు.నిజానికి ఇలాంటి వారిలో అత్యధిక మంది ప్రభుత్వ డిజిటల్ కార్పొరేషన్ నుంచో.. మరో ప్రభుత్వ వ్యవస్థ నుంచో జీతాలు తీసుకుంటూ వచ్చారు. అలా జీతాలు తీసుకుంటూ అప్పట్లో పెట్టిన పోస్టులే ఇప్పుడు అరెస్టులకు కారణం అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ వైసీపీ సోషల్ మీడియాను వ్యవస్థీకృత మాఫియాగా చెబుతోంది. దేశ విదేశాల్లో ఉన్న వారికి డబ్బులు ఇచ్చి మరీ పోస్టులు పెట్టిస్తున్నారని అంటున్నారు. గతంలో న్యాయమూర్తులపై పోస్టులు పెట్టింది కూడా వీరేనని..అలాగే.. టీడీపీ, బీజేపీ, జనసేన అగ్రనేతలు.. వారి కుటుంబాలపై ఇష్టం వచ్చినట్లుగా కామెంట్లు చేసింది కూడా వీళ్లైనని అంటున్నారు. ఫేక్ అకౌంట్లతో వస్తున్నారని వీరందరినీ ఇప్పుడు బయటకు తీశారు. కనీసం రెండువందల మందిని ఇప్పటి వరకూ అదుపులోకి తీసుకున్నారు. వీరి పోస్టులన్నీ అత్యంత జుగుప్సాకరంగా ఉండటంతో న్యాయస్థానాల్లోనూ ఊరట దక్కడం కష్టంగా మారింది. వైసీపీ సోషల్ మీడియా గీత దాటిపోయిందని కూటమి ప్రభుత్వం ముందే చెప్పింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టులు చేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక.. నర్రా రవీంద్రారెడ్డి, ఇంటూరి రవికిరణ్ వంటి వాళ్లకు ఇన్ స్టంట్ ట్రీట్మెంట్ ఉంటుందని టీడీపీ క్యాడర్ అనుకున్నారు. కానీ వాళ్లకు కూడా నోటీసులు ఇచ్చి పంపేశారు. దీంతో టీడీపీ క్యాడర్ లో అసహనం కనిపించింది. నాలుగు నెలల పాటు ఇలాగే జరిగింది. ఇక తమకు అడ్డుఅదుపూ లేదనుకున్నారు. అందరూ బయటకు వచ్చారు. సరైన సమయం చూసి ఏపీ ప్రభుత్వం పంజా విసిరింది. అంటే ఒకరిద్దర్ని జైలుకు పంపి మిగతా వారికి వియ్ స్టాండ్ పోస్టులు వేసే అవకాశం ఇవ్వలేదు. అందర్నీ ఒకే సారి లోపలేస్తున్నారు. కొంత మందిపై పోక్సో చట్టం ప్రకారం కూడా కేసులు పెట్టే అవకాశాలు ఉన్నాయి. దీంతో వైసీపీ సోషల్ మీడియా ఒక్క సారిగా నిస్తేజంగా మారిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. కొంత మంది వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియా అకౌంట్లను డిలీట్ చేస్తున్నారు. ఎందుకైనా మంచిదని క్షమాపణల వీడియోలు పెడుతున్నరా?. శ్రీరెడ్డి అనే సోషల్ మీడియా కార్యకర్తతో పాటు కాదు పదుల సంఖ్యలో ఇలాంటి సారీ ప్రకటనలు కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా అరెస్టులపై లోకల్ ఇంచార్జులు అసలు పట్టించుకోవడం మావేశారు. ఫేక్ అకౌంట్లతో బూతులు మాట్లాడిన వారి కోసం ఎవరూ రావడం లేదు. చాలా మంది ఫేక్ పోస్టులతో వైసీపీ ఆఫీసు నుంచి వచ్చిన కంటెంట్ షేర్ చేసిన వారు ఇప్పుడు అవి చేసింది తామేనని బయటకు తెలియడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇంటి చుట్టుపక్కల వారు కూడా అసహ్యించుకునే పరిస్థితి కనిపిస్తోంది. వీరందరికి భరోసా ఇవ్వకపోతే పార్టీకి పని చేసేందుకు భయపడతారని క్యాడర్ అనుకుంటోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com